18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 20 డిసెంబర్ 2024 | పేజీలు 11




## రోడ్డు భద్రత ఉల్లంఘనలపై
# చర్యలు మరింత పటిష్టం

### జిల్లా అంతటా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ఉధృతం...ప్రజల భద్రతే ముఖ్యం

**చలానాలు జారీ అయ్యాక మూడు నెలల లోపు ఫైన్ అమౌంటు చెల్లించకపోతే వాహనాలు సీజ్ చేస్తాం**

**మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపితే ఆ తల్లిదండ్రులపై కూడా చర్యలు తప్పవు**

**మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ వెల్లడి**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హైకోర్టు సూచనలతో రోడ్డు భద్రత ఉల్లంఘనలపై చర్యలు మరింత పటిష్టం చేస్తున్నామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్పష్టం చేశారు. ఆయన స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో మీడియా సమావేశంలో మాట్లా డారు. హైకోర్టు తాజాగా సూ చించిన మేరకు జిల్లా అంతటా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ మరింత ఉధృతం చేస్తున్నామన్నారు. ఉల్లంఘనదారులకు చలానాలు జారీ అయ్యాక మూడు నెలల లోపు ఫైన్ అమౌంటు చెల్లించకపోతే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపితే ఆ తల్లిదండ్రులపై కూడా

మిగతా 2లో



## అంతర్ జిల్లాల
# దొంగల ముఠా అరెస్ట్

### రాగి అల్యూమినియం స్వాధీనం

**రైతుల వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలోని 630 కిలోల రాగి, అల్యుమినియం, వైర్లు స్వాధీనం..**

**నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసిన సిసిఎస్, అనంతపురం రూరల్ పోలీసులు**

**అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో ఏడాది నుండీ జరిగిన 33 దొంగతనాలలో రికవరీలు చూపిన పోలీసులు**

**మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**

03

## ప్రజా సమస్యలపై
# అధికారులతో సమీక్షా సమావేశం

**హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి.**



**ప్రజా సమస్యలపట్ల అధికారులు సానుకూలంగా స్పందించాలి.**

**ప్రజా సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.**

**మడకశిర,మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన గుర్తించి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అధికారులకు సూచించారు.స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో గురువారం మున్సిపాలిటీ అధికారుల తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సమస్యలను అధికారులు గుర్తించి, సమస్య పరిష్కారానికై తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రాజు అధికారులకు సూచించారు. ప్రధానంగా మున్సిపాలిటి ప్రజలు తాగునీటి సమస్య, డ్రైనేజి సమస్యలు, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి సమస్యలు తన దృష్టికి వచ్చినట్లు ఎమ్మెల్యే రాజు తెలిపారు. అధికారులు ప్రణాళికా బద్దంగా వార్డులను పర్యవేక్షించాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు చేపట్టాలని అధికారుకారులకు ఆయన దిశనిర్దేశం చేశారు. అదేవిధంగా పట్టణంలో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదని, వీధులు శుభ్రంగా ఉండడంలేదని పెద్ద ఎత్తున ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. పారిశుధ్య పనులకు అధికారులు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చి, తక్షణమే పారిశుధ్య పనులను చేపట్టాలని,లేకపోతే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై

మిగతా 2లో



# బాధ్యతగా పనిచేయండి..

### -ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

**అర్హులైన అందరికీ ఇళ్లు ఉండాలి.. ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రామగిరి మేజర్ న్యూస్:** ఈ ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని రామగిరి, చెన్నేకొతపల్లి, కనగానపల్లి మండలాల్లో ఇళ్ల నిర్మాణాలపై హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల గురించి అధికారులను ఆరా తీశారు. ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారిలో చాలా చోట్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని.. అలాగే కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. అయితే అందులో అంతా అర్హులే ఉన్నారా.. లేక అనర్హులకు ఇచ్చారా అన్న అంశాల గురించి కూడా ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఇంకా ఇళ్లు లేని లబ్ధిదారులు వివరాలు సేకరించాలని.. అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్లు కూడా మంజూరు చేయించే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత అన్నారు.



## ప్రమాద బాధితుల కుటుంబాలకు
# అండగా ఉంటాం

### శివ కేశవ కుటుంబానికి రూ.30 లక్షలు పరిహారం, పెన్షన్, బాధ్యత నాది : మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి

04

## భూముల మార్కెట్ విలువల ప్రక్రియను
# వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిషనర్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ ద్వారా జారీ చేసిన మార్కెటింగ్ విలువ పథకం మరియు మార్గదర్శకాల నియమావళి 1998 లోని రూల్ 4 (2) ప్రకారం భూముల మార్కెట్ విలువలను జాగ్రత్తగా పరిశీలించి ఈనెల 27 నాటికి ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మార్కెట్ విలువల సవరణ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఉమ్మడి జిల్లాల అధికారి విజయలక్ష్మి, జిల్లా రిజిస్టారర్ కృష్ణకుమారి, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, మరియు సబ్ రిజిస్ట్రర్లు, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఇటీవల వెలువడిన ఉత్తర్వుల మేరకు భూములు-స్థలాల మార్కెట్ విలువలు పెంపుదల చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పెంచిన మార్కెట్ విలువలను ప్రజలకు తెలిసే విధంగా రిజిస్ట్రేషన్ శాఖ వారి వెబ్సైట్ సమాచారం కోసం https://registration.ap.gov.in/igrs లో మరియు ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో

మిగతా 3లో



## విధుల్లో అలసత్వం వహిస్తే
# కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ అన్ని అంశాలలో పూర్తిగా వెనుకబడినట్లు గుర్తించడం జరిగిందని,విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లాకలెక్టర్ టిఎస్. చేతన్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఐసిడిఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల పనితీరు గురించి ఐసిడిఎస్ ఇన్చార్జి పిడి సుధా వరలక్ష్మి, సంబంధిత సీడీపీఓలతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాలా విషయాల్లో ఐసిడిఎస్ శాఖ ద్వారా సత్ఫలితాలు కనబడలేదని జిల్లా కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆ తర్వాత వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు సకాలంలో సక్రమంగా పాలు, గుడ్లు పంపిణీ జరగాలని దీనిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్

03

# ట్యాంక్ నిర్మాణం కోసం సర్వే

## పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండల కేంద్రం లోనే సిద్దాపురం రోడ్డుకి సమీపంలో పార్కులైజేషన్ ట్యాంక్ నిర్మాణం కొరకు ప్రైవేటు సంస్థ గురువారం సర్వే నిర్వహించడం జరిగింది. ప్రైవేటు సంస్థ డిపిఆర్ తయారుచేస్తున్న నేపథ్యంలో సర్వే నిర్వహించినట్లు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వే నిర్వహించి డిపిఆర్ తయారు చేసి ఆర్థిక శాఖకు పంపనున్నట్లు ప్రైవేటు సంస్థ అధికారులు తెలిపారు.

# రోడ్డు భద్రత ఉల్లంఘనలపై చర్యలు మరింత పటిష్టం

▸▸ మొదటి పేజీ తరువాయి

చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా..డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఆర్‌సిలు, త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్, ఆటోల ఓవర్లోడింగ్, డ్రంకన్ డ్రైవ్, ఆపోజిట్ డ్రైవింగ్, నంబర్ లెస్ వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్, రేసింగ్ లపై దృష్టి పెడతామన్నారు. ఉల్లంఘనదా రులపై జరిమానా లు విధిస్తామన్నారు. ఈనేపథ్యంలో... డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆర్‌సిలు లేకుండా వాహనాలలో తిరగరాద న్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కిం గ్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఓవర్ లోడ్‌తో ఆటోలలో ప్రయాణీకుల ను తరలించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. నంబర్ లేని వాహనాలలో వెళ్లడం, ఆపోజిట్ రూట్ లో పోవడం, ర్యాష్ డ్రైవింగ్, రేసింగ్ లపై కూడా పక్కాగా చర్యలు ఉంటాయన్నారు.

# రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ సదస్సులు



**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా రెవిన్యూ రికార్డులు ప్రక్షాళన చేసేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ డి ఓబులేసు పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ అవర ణలో తహశీల్దార్ డి ఓబులేసు అధ్యక్షతన గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యాలయంలో అయా సమస్యలతో వచ్చిన అర్జీలను నేరుగా తహశీల్దార్ తీసుకున్నారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలు శ్వాశిత పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచ రణ రూపోదించి ముందుకు సాగుతుందోన్నారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు తమ దృష్టికి తీసుకోని వచ్చి వాటి సమస్యలు పరిష్కరిం చుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన రెవిన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ అధికారి మంజునాథ్, మండల సర్వేయర్ సాయి, విఆర్వో లు సురేంద్ర, నాగరాజుతో పాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ఇద్దరికి గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని తపోవనం సర్కిల్ లో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంలో నగర శివారుకు వెళ్లి తిరిగి అనంతపురం వైపుకు వస్తుండగా వెనుక నుంచి కారు ఢీకొన్న సంఘటన లో నగరానికి చెందిన రాధాకృష్ణ, మహీధర్ అనే ఇద్దరికీ తీవ్ర గాయాల య్యాయి. దీంతో గాయపడిన వారిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని సంఘమిత్ర కాలానికి చెందిన షైక్షా వలి అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతను జీవితం పై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో గమనించిన కుటుంబ సభ్యుల హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# డా బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారత హోమ్ మంత్రి అమిత్ షా ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించే రీతిలో మాట్లాడడంతో గురువారం గుంతకల్లు పట్టణంలోని స్థానిక మున్సిపల్ ఆఫీసు దగ్గర వున్న బాబా సాహెబ్ డా బిఆర్ అంబెడ్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తగరం రామాంజనేయులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ గ్రామ ముఖ్య అతిధిగా పాల్గొని మంగళవారం పార్లమెంట్ లో భారత హోమ్ మంత్రి అమిత్ షా బాబా సాహెబ్ అంబేద్కర్‌ని అవమానించే విధంగా మాట్లాడడం దేశానికే చెడ్డ పేరు అంబెద్కర్ ప్రపంచ మేధావి ఆయన విగ్రహాలు ప్రపంచంలోని ఉన్నతమైన విశ్వవిద్యాలయాల్లో ఏర్పాటు చేసి అనేక పాఠ్యంశాల్లో ఆయన జీవిత చరిత్రలు వున్నటువంటి దేశ నాయకుడు రాజ్యాంగ శిల్పి అంబేద్కర్, ఈ మతన్మోద బిజెపి రాజ్యాంగాన్ని తూట్లు పోడుస్తుండడమే కాక ఆంబేద్కర్‌ని అవమానించడం బిజేపి కే చెందింది.



అంబెడ్కర్‌ను అవమానించిన బి.జె.పి అమిత్ షా లు కు పుట్టగతులు లేకుండా ఓటు అనే ప్రవాహంలో కొట్టుకుపోతారని, అమిత్ షా వెంటనే దేశానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని తెలిపారు. ఈ కార్యమంలో సీనియర్ నాయకులు పి లక్ష్మినారాయణ యాదవ్, సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు పఠాన్ ఖాదర్ వలి ఖాన్ సీనియర్ నాయకులు బి రామచంద్ర, మైనార్టీ నాయకులు షేక్ మహమ్మద్ యూసుఫ్, మండల నాయకులు బి పుల్లన్న, కోర్టు మస్తాన్ పి విజయ మోహన్ రెడ్డి, దాసరి రవి కుమార్, కమాన్ తిమ్మారెడ్డి, గుమ్మనూర్ ఓబులేసు, లక్ష్మన్న, షేక్ ఇబ్రహీమ్, షకీల్, మహిళా నాయకురాళ్లు ఎం దీప్తి, తులసి, కమల తదితరులు పాల్గొన్నారు.

# స్వాములకు అన్న ప్రసాదం వితరణ చేసిన తిమ్మలాపురం చంద్ర, బ్యాంకు కృష్ణారెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు పట్టణం చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు మాల ధరించిన అయ్యప్ప భక్తులకు గురువారం రాంనగర్ కి చెందిన తిమ్మలాపురం చంద్ర వీరి కుటుంబ సభ్యులు మరియు బ్యాంకు కృష్ణారెడ్డి వీరి కుటుంబ సభ్యులు అన్నదానము నిర్వహించినట్లు శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ మాట్లాడుతూ ఈ అన్నదానమునకు ఒక్కసారి రూ. 10.116లు కమిటీ వారికి ఇచ్చినచో ప్రతి సంవత్సరం ఒక రోజు వారి పేరు మీద శ్రీ అయ్యప్ప స్వామి వారికి వివిధ అభిషేకాలు అన్న ప్రసాదము అభిషేకం గావించి మాలధారణ చేసిన స్వాములకు అన్న ప్రసాదం నిర్వహించబడునని తెలిపారు. ఈ అన్న ప్రసాద వితరణ ప్రతి సంవత్సరం నెంబర్ ఒకటో తేదీ నుండి జనవరి పదవ తేదీ వరకు 41 రోజులపాటు ప్రతిరోజు దాదాపు 150 మందికి అన్న ప్రసాదం వితరణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ అన్న ప్రసాద వితరణకి పదివేల 116రూపాయలు శాశ్వత అన్న వితరణ మరియు పీఎం ఇచ్చి స్వామివారి అన్న ప్రసాదమునకు సహకరించాలని కోరారు.

# రెవెన్యూ సదస్సులో అర్జీలను స్వీకరించిన డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని మరుట్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం రోజున డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు రైతుల నుండి వస్తున్నటువంటి ఆర్జీలు పరిశీలించి అర్హత ఉండి పరిష్కారం కానీ సమస్యల ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ అన్నారు. ఈ రెవెన్యూ సదస్సు కు మొత్తం 19 అర్జీలు రాగా అందులో 18 అర్జీలు భూమికి సంబంధించినవి అయితే ఒక అర్జీ రస్తాకు సంబంధించిన వచ్చాయని డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన పయ్యావుల శ్రీనివాసులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని పి నారాయణపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గోవిందు రెడ్డి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కున గురువారం టిడిపి నేత పయ్యావుల శ్రీనివాసులు తమ స్వగృహము నందు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 1,22,327లు చెక్కును అందించారు. బాధితులకు తెలుగు దేశం పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి నారాయణపురం, గ్రామ తెదేపా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులతో సమీక్షా సమావేశం

▸▸ మొదటి పేజీ తరువాయి

వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షించుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.దఅదే విధంగా ఇళ్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించి, తగిన చర్యలు చేపట్టాలి అని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మున్సిపాలిటీ అధికారులు ,తెదేపా నాయకులు,కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను తప్పకుండా ధరించాలి

## ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ప్రజలకు సూచన



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ను ధరించాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ప్రజలకు సూచించారు. మండలంలోని లింగమనల్లి గ్రామంలో గురువారం ప్రజలను ఉద్దేశించి గ్రామసభ ఏర్పాటు సమావేశంలో ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. అంతేకాకుండా గ్రామంలో ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ పెద్దలకు వివరించారు. అనంతరం సైబర్ క్రైమ్( సాంకేతిక పనులపై ) గురించి కూడా, ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ సెపక్ తక్రా క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేరళ రాష్ట్రం పయనీర్ లో కాసరగడ్డ కేంద్రంగా జరిగే జాతీయస్థాయి సెపక్తక్రా క్రీడా పోటీల్లో తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలవాలని ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్, ఆర్ డి టి ఎం.డి కిష్టప్ప, ఎస్సై జనార్దన్ నాయుడు ఆకాంక్షించారు. గురువారం జాతీయ స్థాయికి ఎంపికై ఐదు రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకున్న సెపక్తక్రా క్రీడాకారులకు సీఐ చిన్న గౌస్ తన చేతుల మీదుగా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్, ఆర్‌డిటి, మహేశ్వరి ఆంగ్ల మాధ్యమ పాఠశాల సౌజన్యంతో క్రీడాకారులకు ఐదు రోజులపాటు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి సెపక్ తక్రా పోటీలకు జట్టు ఎంపిక కావడం పై క్రీడాకారులను అధికారులు అభినందించి, ప్రోత్సహించారు. జాతీయస్థాయి లో జరిగే సెపక్ తక్రా పోటీల్లో విజేతులుగా నిలవాలని రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెపక్ తక్రా జిల్లా సంఘం కార్యదర్శి ఎం ఎన్ షాహిన్, జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం దావుద్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు గణేష్ బాబు, పి ఈ టి మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల దొంగల ముఠా అరెస్ట్

## రాగి, అల్యూమినియం స్వాధీనం

**రైతుల వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించిన విద్యుత్ ట్రాన్సుఫార్మర్లలోని 630 కిలోల రాగి, అల్యుమినియం, వైర్లు స్వాధీనం..**

**నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసిన సిసిఎస్, అనంతపురం రూరల్ పోలీసులు**

**అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో ఏడాది నుండీ జరిగిన 33 దొంగతనాలలో రికవరీలు చూపిన పోలీసులు**

**మీడియా సమావేశం నిర్వహించి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : రైతుల వ్యవసాయ భూముల వద్ద ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలో ఉన్న రాగి అల్యూమినియం దొంగతనాలకు పాల్పడే నలుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఉదయం నగరంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంబదూరు మండలం నూతిమడుగు గ్రామానికి చెందిన రాఘవేంద్ర తోపాటు, రాంపురం గ్రామానికి చెందిన చిరంజీవి, పరంధామ, నూతిమడుగు కు చెందిన ఎర్రి స్వామి లను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. తిప్పేపల్లి గ్రామానికి చెందిన వాసు వెంకటం పల్లి గ్రామానికి చెందిన వన్నూరు స్వామిలు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. విద్యుత్ ట్రాన్సుఫార్మర్లకు సంబంధించిన 450 కిలోల రాగివైర్లు, 180 కిలోల అల్యుమినియం వైర్లు వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

**ముఠా నేపథ్యం** : వీరిలో రాఘవేంద్ర కీలకమైన నిందితుడు. ఇతను వృత్తిరీత్యా ఎలెక్ట్రీషియన్. విద్యుత్ శాఖ స్థానిక అధికారులకు మరియు హెల్పర్లకు సపోర్ట్ వర్కర్ గా వెళ్లేవాడు. పని ఉన్న రోజు ఇతనికి కూలీ ఇచ్చేవారు. సొంత ఇల్లు కట్టుకోవాలనే చిరకాల కోరిక ఇతనికి ఉండేది. రోజువారీ వచ్చే కూలీ డబ్బులతో కుటుంబ పోషణకు సరిపోయేది. ఈక్రమంలో ఇల్లు అయ్యే నిర్మాణపు ఖర్చుల కోసం చోరీలు చేయాలనుకున్నాడు. రైతుల వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించిన విద్యుత్ ట్రాన్సుఫార్మర్ల రిపేరీలో తనకున్న అనుభవం దృష్ట్యా ట్రాన్సుఫార్మర్లలోని రాగి అల్యూమినియం, వైర్లను దొంగలించేందుకు సిద్ధమయ్యాడు. విద్యుత్ బిల్లులు తీసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులైన చిరంజీవి, పరంధామలను జత చేసుకున్నాడు. వీరితో పాటు పరారీలో ఉన్న వాసు కూడా ముఖ్యుడే. ఇతనిపై కంబదూరు పోలీసు స్టేషన్ లో రౌడీషీట్ కూడా ఉంది. రాఘవేంద్ర, చిరంజీవి, పరంధామల ముఠాతో కలిసి ఇతను మరియు మిగితా నిందితులైన వన్నూరుస్వామి ఏ జానీ, ఎర్రిస్వామి లు తోడయ్యారు. ఈ ముగ్గురు కూడా విద్యుత్ శాఖ హెల్పర్లకు సపోర్ట్ వర్కర్లుగా వెళ్లే వారు. విద్యుత్ శాఖ హెల్పర్లకు అయిన వన్నూరుస్వామి ఏ జానీ, ఎర్రిస్వామి లు దొంగతనం చేయుటకు అనువైన ప్రదేశాలను మరియు రాగి వైర్ కలిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి రాఘవేంద్ర కు చెర వేసే వారు. గత ఏడాది నుండీ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలలోని వ్యవసాయ తోట్లలో ఉంటున్న విద్యుత్ ట్రాన్సుఫార్మర్లను టార్గెట్ చేసుకుని ఈ ముఠా సభ్యులు వెళ్లి చోరీలు చేశారు. చోరీల సమయంలో ట్రాన్సుఫార్మర్ విప్పి అందులో ఉన్న రాగి, అల్యుమినియం వైర్లను సంచుల్లో తరలించడం... విక్రయించేందుకు సులువుగా ఉండేలా వైర్లను ముద్దలుగా చేయించి స్థానిక కక్కలపల్లి సమీపంలోని ఓ గుడిసెలో వీరు దాచారు. ఈ చోరీ సొత్తును హైదరాబాద్ లో విక్రయించేందుకు సిద్ధమైన సమయంలో పోలీసులకు ఆ సమాచారం వెళ్లడం... అరెస్టు చేయడం జరిగింది.

**ఈ ముఠా పాల్పడిన దొంగతనాలు... నమోదైన 33 కేసులు** : కళ్యాణదుర్గం రూరల్ పి.ఎస్ పరిధిలో - 06, పుట్లూరు -04, అనంతపురం రూరల్ - 03, కంబదూరు - 03, రాప్తాడు-03, చిలమత్తూరు - 02, ఇటుకలపల్లి-02, తాడిపత్రి రూరల్ - 02, విడపనకల్లు - 02, యాడికి - 02, బుక్కరాయసముద్రం-02, గార్లదిన్నె-01, కుందిర్పి-01.

లిలి వీరి లో రాఘవేంద్ర-08 కేసులు, వాసు-03 కేసులు మరియు యెర్రిస్వామి-02 కేసులు, పాత కేసు లలో ముద్దాయిలు గా ఉన్నారు:

**రైతుల వ్యవసాయ మోటార్లు, విద్యుత్ ట్రాన్సుఫార్మర్ల చోరీలపై ప్రత్యేక నిఘా... అరెస్టు వివరాలు** : రైతుల వ్యవసాయ మోటార్లు, విద్యుత్ ట్రాన్సుఫార్మర్ల చోరీలపై ప్రత్యేక నిఘా వేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో అనంతపురం అడిషనల్ ఎస్.పి డి.వి.రమణ మూర్తి పర్యవేక్షణ లో, అనంతపురము సిసిఎస్ సి.ఐలు ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి మరియు అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్, రూరల్ ఎస్ఐ రామ్ బాబుల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా వేశారు. పక్కారాబడిన సమాచారంతో ఈ సి.ఐల ఆధ్వర్యంలో సిసిఎస్ హెడ్ కానిస్టేబుళ్లు మల్లికార్జున, చంద్రశేఖర్, శ్రీధర్ ఫణి, శ్రీనివాసులు, నరసింహులు, వెంగప్ప... కానిస్టేబుళ్లు రంజిత్ కుమార్, బాలకృష్ణ, షామీర్ లు మరియు అనంతపురం రూరల్ హెడ్ కానిస్టేబుళ్లు గిరిబాబు, ప్రసాద్, కానిస్టేబుళ్లు రాజు, శివయ్య, ప్రసాద్, పాండవ, అనిల్ కుమార్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి స్థానిక కక్కలపల్లి సమీపంలోని ఓ గుడిసెలో దాచిన రాగి, అల్యుమినియం వైర్లను స్వాధీనం చేసుకున్నారు. రైతులను ఇబ్బందిపెడుతున్న ఈ అంతర్ జిల్లా దొంగల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న అనంతపురం సిసిఎస్ సి.ఐ ఇస్మాయిల్ మరియు అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్, రూరల్ ఎస్ఐ రామ్ బాబు ల బృందాలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# ఈ నెల 30 వరకు రబీ పంటల బీమా ప్రీమియం చెల్లింపు గడువు పొడిగింపు

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి - ఉద్యానవన శాఖ అధికారి గౌసియా**

**శెట్టూరు, మేజర్ న్యూస్** : వ్యవసాయ ఉద్యానవన పంటలలో సాగుచేసిన రైతులకు సలహాలు సూచనలు మరియు రబీలో పంటలు సాగుచేసి పంట నమోదు చేసుకున్న రైతులకు బీమా ప్రీమియం చెల్లింపు గడుపును ఈ నెల 30వ తేది వరకు పొడగించినట్లు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శెట్టూరు కుందుర్పి కంబదూర్ ఉద్యానవన శాఖ అధికారి గౌసియా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీలో పంటల బీమా ప్రీమియం వరి కు ఎకరాకు రూ.630లు టమోటా పంటకు ఎకరాకు రూ.1600లు మామిడికు రూ.1650లు నగదును రైతులు తమ దగ్గరలోని బ్యాంక్ కామన్ సర్వీస్ సెంటర్లలో చెల్లించాలని తెలిపారు. అలాగే ఖరీఫ్లో సాగుచేసిన కంది పంటలో తెగుళ్ల గురించి సలహాలను రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా రైతులు తమ పంట పొలాల్లోని భూసార పరీక్షల ఆధారముగా ఎరువులను వాడాలని అన్నారు. అరటిలో సిగ టోక తెగుళ్లు నివారణ చర్యల గురించి తెలిపారు. రైతులకు సబ్సిడీ ద్వారా ట్రాక్టర్లు పనిముట్లు స్ప్రేయర్లు ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యలు పరిష్కరిస్తాం

**- డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ తిప్పే నాయక్**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : రైతుల, భూ సమస్యలు రెవెన్యూ సదస్సులతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ తిప్పే నాయక్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో రెవెన్యూ సదస్సుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తహసిల్దార్ షర్మిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు కార్యక్రమంలో రెవెన్యూ సదస్సు ముఖ్య ఉద్దేశంను ప్రజలకు, రైతులకు వివరించారు ఇందులో భాగంగా రైతులు ప్రజలు వారి సమస్యలను మాకు తెలియజేస్తే వాటిని పరిష్కరించినందుకు అధికారులు కృషి చేస్తారన్నారు. గ్రామంలో రైతులు భూ సమస్యలపై 2 అర్జీలను అధికారులకు అందజేశారు. వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాదేవి, రెవిన్యూ అధికారి వెన్నెల సర్వేయర్లు, టిడిపి నాయకులు డి లక్ష్మీనారాయణ, ఓబయ్య, రాజన్న, రఘు, చిరంజీవి, అశోక్, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని ఆవులన్న గ్రామానికి చెందిన హరిజన మారెన్న(32) గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. మృతుడు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడని, మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారని, మృతుడు టిడిపి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే కార్యకర్త అని సర్పంచ్ రామ్మోహన్ చౌదరి తెలిపారు. మృతుని కుటుంబాన్ని టిడిపి నాయకులు రామ్మోహన్, వెంకటస్వామి, సుబ్బన్న, గోపాల్ పరామర్శించి కుటుంబానికి ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తామని నాయకులు తెలిపారు.

## భూముల మార్కెట్ విలువల ప్రక్రియను వేగవంతం చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

నోటీసు బోర్డులలో ఏర్పాటు చేయడం జరిగిందని,సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయం ఫోన్ నెంబర్లను కూడా నోటీస్ బోర్డ్ నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన భూముల విలువలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే 24-12-2024 వరకు ప్రజలు తెలియజేసుకొవచ్చునని, అలాగే వచ్చిన అభ్యంతరాలు అంశాలపై డిసెంబర్ 27న విలువల స్వర్ణ కమిటీలో చర్చించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆమోదం పొంది పెంచబడిన భూములకు సంబంధించి 1-1- 2025 నుండి అమలులోకి రావడం జరుగుతుందని తెలిపారు. మార్కెట్ వాల్యూ సవరించిన సమాచారాన్ని (కార్డ్) ద్వారా డిపార్ట్మెంటల్ వెబ్సైట్ లో ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# ఘనంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ సమన్వయబాద్యుడు వాసగిరి మణికంఠ**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : అంగరంగ వైభవంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాద్యుడు వాసగిరి మణికంఠ పాల్గొని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఇన్చార్జ్ కరేగౌడ మంజునాథ్ గౌడ, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయదుర్గం రంజిత్, కసాపురం సుబ్బయ్య, అమర్, వంశీ, డోనిముక్కల విజయ్, లారెన్స్, గిరిధర్ గుంతకల్ మరియు రాయదుర్గం నియోజకవర్గం జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. ముఖ్యంగా పిల్లలలో పోషక ఆహార లోపం లేకుండా చూడాలని, అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్లు మరియు తాగినీటి సౌకర్యాలు కల్పించాలని, నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు మరియు తాగునీటి సౌకర్యాల పనులను త్వరగా పూర్తి చేయాలని, ఈ విషయంలో గ్రామీణ నీటిపారుదల శాఖ- పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమన్వయంతో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు తప్పనిసరిగా చేపట్టాలని, అంగన్వాడీ కార్యకర్తలకు అప్పగించిన పనులపై పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టడానికి గ్రామ, మండల స్థాయిలలో నిర్వహించబోయే సమావేశాలు, అవగాహన కార్యక్రమాల ప్రణాళికను సిద్ధం చేసి తనకు సమర్పించాలని పిడిను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన 154 అంగన్వాడి కేంద్రాలలో ఇంకుడు గుంతలు, ఇతర సామాగ్రి పంపిణీ పనులను వెంటనే పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు సిడిపిఓ, సూపర్వైజర్లు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించి, నిర్లక్ష్యంగా ఉన్న కేంద్రాల కార్యకర్త మీద చర్యలు తీసుకోవాలని, పనిచేసేవారు ఏ హోదాలో ఉన్నప్పటికీ వారిని ప్రోత్సహిస్తూ అట్టివారి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లా రెవెన్యూ అధికారిని సంప్రదించి ఫోక్సో చట్టం అవగాహన సదస్సులు, సమావేశాల గురించి చర్చించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంపుల ద్వారా చిన్న పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలన్నారు. బాల్య వివాహాలపై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు ఆయా ఆర్డీవోలతో సమన్వ యం చేసుకొని నిర్వహించాల న్నారు. మండల స్థాయిలో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి,శాఖ పనితీరుపై పర్యవేక్షణ చేపట్టాలని ఇంచార్జ్ పిడి. సుధా వరలక్ష్మిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఐసిడిఎస్ లో పనిచేసే ఉద్యోగ సిబ్బంది , ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇకపై తానే స్వయంగా ఐసిడిఎస్ పనితీరుపై ప్రత్యేకంగా దృష్టిని సారించడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. కొన్ని ప్రాంతాలలో సిడిపిఓలు చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేకపోతున్నారని, తమ పరిధిలో ఉన్న సమస్యలు జిల్లా కేంద్రానికి ప్రజా పరిష్కార వేదికకు వస్తున్న ట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకూడదని హెచ్చరించారు. పెనుగొండ ,హిందూపురం మడకశిర ,గుడిబండ, తదితర ప్రాజెక్టులలో పనితీరు మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, ఎస్డిసి సూర్యనారాయణ రెడ్డి, డిసిఓ సుదీష్ , డిసిపిఓ మహేష్ లు పాల్గొన్నారు.

**ప్రకటన**

**OS. No: 302/2024**

గోరంట్ల పొలం సర్వే నెంబర్ 72-2 విస్తీర్ణం 1.22 Acre పైకి 0.61 Acre, Survey No:72-6 విస్తీర్ణం 0.29 Acreపైకి 0.14 1/2 Acre మొత్తం 0.75 1/2 డబ్బై అయిదున్నర సెంట్ల భూమిని లేట్ తలారి వీరప్ప కుమార్తెలు అయిన చింతామణి, ఆదిలక్ష్మి, ఆర్.ఈశ్వరమ్మ అను వారు పి.చంద్రశేఖర్ రెడ్డి (వడల చంద్రారెడ్డి) S/o పి.నరసింహారెడ్డి అను నాకు విక్రయించగా 07-11-2024లో చిలమత్తూర్ సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాను. ప్రతివాదుల మీద పెనుకొండ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో దావా నెంబర్ 302/2024 వ్యాజ్యం పెండింగ్ ఉన్నది కావున ఈ భూమికి సంబంధించి క్రయ విక్రయాలు చేయరాదు. అలా చేసిన యెడల న్యాయపరంగా చెల్లుబాటు కాదు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇట్లు: **Kp రమేష్ బాబు, అడ్వకేట్,**
పెనుకొండ-505 110, శ్రీ సత్యసాయి జిల్లా.
**Cell: 6305685949**

## ఆవులెన్న గ్రామంలో రెవెన్యూ సదస్సు

### గ్రామస్థాయిలో భూ సమస్యల పరిష్కరించే దిశగా చర్యలు : డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** గ్రామస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర టీడీపీ ప్రభుత్వం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ తెలిపారు. గురువారం ఆవులన్న గ్రామంలో తహసీల్దార్ సి షర్మిల అధ్యక్షత రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ముందుగా సీఎం చంద్రబాబు నాయుడు సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు, సర్పంచ్ హాజరయ్యారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు రైతులు తమ భూ సమస్యలపై అధికారులకు అర్జీ లు ఇవ్వడం జరిగింది. రైతుల నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో గ్రామానికి సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించామని 10అర్జీలు వచ్చాయని వాటికి పరిష్కారం చూపుతామని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామా దేవి, విఆర్ఓ వెన్నెల, పంచాయతీ కార్యదర్శి శమంతకమణి, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, టిడిపి నాయకులు వెంకటస్వామి, రిటైర్డ్ టీచర్ శ్రీరాములు, బోయ అంజి, గొల్ల రాజు, ఎఫ్ఎ నోమేష్ సచివాలయ సిబ్బంది, వీఆర్ఏలు గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## జేఎన్టీయూలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విభాగము లో ఏఐసిటిఈ – అటల్ ఆధ్వర్యంతో ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగుతున్న ప్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం వక్తగా వ్యవహరించిన డాక్టర్ సమీనా బేగం, సైంటిస్ట్ సి ఎస్ఆర్ఐ – ఐఐసిటి హైదరాబాద్ వారు మాట్లాడుతూ కిచెన్ వేస్ట్ అగ్రికల్చర్ వేస్ట్ నుండి బయోగ్యాస్ ఎలా ఉత్పత్తి చేయాలో వివరించారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఎస్.కె యూనివర్సిటీ లో ఉన్న అటల్ ఇంకుబేషన్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ ఉన్న చాలా ఇన్నోవేషన్స్ ను విద్యార్థులు తిలకించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రొ.టి. బాలనరసయ్య, కోకోఆర్డినేటర్ ఆచార్య దిలిప్ కుమార్, విభాగ అధిపతి డాక్టర్ ఎమ్. కళ్యాణ్ కుమార్, డాక్టర్ ఎస్. శారద తెలియజేశారు.

## ఆయాలకు, స్వీపర్లకు జీతాలు ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి

### -ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు,ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈపీఎఫ్ ఈఎస్ఐ వెసులుబాటు కల్పించాలని, ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు ఏ నెలకు సంబంధించిన జీతాలు ఆ నెలలోనే చెల్లించాలని పలు సమస్యలపై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ తిరుపాలు ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ క్రిష్ణయ్యకు బుధవారం వినతిపత్రం అందచేశారు. పాఠశాలల్లో ఆయాలుగా స్వీపర్లుగా నిరుపేదలైన దళితులే ఎక్కువగా పనిచేస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత మరియు జీతాలు పెంచి, న్యాయం చేయాలని కోరారు. ఏడి వెంటనే స్పందించి పై విషయాలన్నీ అధికార దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అజయ్ బాబు, కోశాధికారి ఓబులేష్, పవన్ కుమార్, భువనేశ్వరి, ఎమ్మార్పీఎస్ నాయకులు జయప్రకాష్, పక్కిరప్ప ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

### ఉరవకొండ తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో వారసత్వంగా తమకు సాయంక్రమించిన భూముల్లో, ఇతరుల నుంచి కొనుగోలు చేసిన భూముల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా అలాంటి వాటికి సంబంధించి పూర్తి వివరాలతో కూడిన అర్జీలను సదస్సు దృష్టికి తీసుకొస్తే వాటిని పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. మండల పరిధిలోని బూదగవి రెవెన్యూ గ్రామం పీర్ల చావడి వేదికగా గురువారం తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలతో పాటు ఇతరత్రా సమస్యలకు సంబంధించి అర్జీలను సమర్పించాలని కోరారు. భూమి వివరాలు ఆన్లైన్లో నమోదు కాకపోవడం, పొలాలకు సంబంధించి రస్తా సమస్యలు, వారసత్వంగా సంక్రమించిన భూములపై తమకు హక్కులు కల్పించడం లాంటి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. హిందూ స్మశాన వాటికకు సంబంధించి అవసరమైన స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పరిష్కరించాలని



మాజీ సర్పంచ్ చిరంజీవి,మాజీ ఎంపీపీ కేజే కుల్లాయప్ప అధికారులను కోరారు. ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంటే స్మశానానికి ఇచ్చేందుకు చర్యలు చేపడతామని తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా భరోసా ఇచ్చారు. కొత్త పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకుంటే తక్షణమే మంజూరు చేసి వాటిపై తమకు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, రీ సర్వే పవన్ కుమార్, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి కే విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, వీఆర్వోలు కృష్ణ కీర్తి, ఉల్లిగప్ప, గ్రామ సర్వేయర్లు జాహ్నవి, వినోద్ కుమార్, అనిల్, రాందాస్ నాయక్, దేవదాయ శాఖ సిబ్బంది పురుషోత్తం, కంప్యూటర్ ఆపరేటర్ మారుతి, మహేంద్ర గౌడ్, మాజీ సర్పంచ్ బసవన గౌడ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుల కుటుంబాలకు అండగా ఉంటాం

### శివ కేశవ కుటుంబానికి రూ.30 లక్షలు పరిహారం, పెన్షన్, బాధ్యత నాదిలి - మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని యాడికి మండలం బోయరెడ్డిపల్లి దగ్గర ఉన్న ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం బుధవారం రాత్రి చోటుచేసు కుంది. సిమెంట్ ఫ్యాక్టరీ లోని కూలర్ మరమ్మత్తులు చేస్తుండగా కూలర్ కు రంధ్రం పడి అందులోని సుమారు 400 డిగ్రీల అధిక ఉష్ణోగ్రత గల పౌడర్ ఆరుగురు మీద పడినట్లు కార్మికులు తెలిపారు. ఈ ప్రమాదంలో పెద్దవడుగూరు మండలం కిష్టిపాడు గ్రామానికి చెందిన శివ కేశవ అనే కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే యాడికి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన షణ్ముఖనంద రెడ్డి, చింతలయపల్లి గ్రామానికి చెందిన కంబగిరి రాముడు, బీహార్ రాష్ట్రానికి చెందిన ధర్మన్ సింగ్, దీపక్, వికాస్ ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను ఫ్యాక్టరీ కి చెందిన వాహనంలో తాడిపత్రి ఆసుపత్రి తరలించి వైద్య సేవలు అందించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు సమాచారం.తాడిపత్రి డిఎస్పి రామకృష్ణుడు గురువారం ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని క్షేత్రస్థాయి లోకి వెళ్లి పరిశీలించారు. ఫ్యాక్టరీ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జరిగిన ప్రమాదాన్ని వామపక్ష పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్టరీ యాజమాన్య నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని వాపోయారు. బాధితులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

ప్రమాదానికి గురైన బాధితులను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదం జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రమాదంలో మరణించిన శివ కేశవ కుటుంబానికి సిమెంటు పరిశ్రమ నుండి 30 లక్షలు పరిహారం ఇవ్వడానికి పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. సిమెంట్ పరిశ్రమలో మృతుడి భార్యకు ఉద్యోగం భద్రత కల్పించి, ప్రతినెల పెన్షన్ వచ్చే విధంగా యాజమాన్యంతో మాట్లాడుతానని తెలిపారు. అలాగే రెండె ఎకరాల భూమిని అడగడం జరిగిందని, గ్రామంలో ప్రభుత్వ భూమి ఉంటే ఇవ్వడానికి తాసిల్దార్ కు విన్నవిస్తామని తెలిపారు. వీటన్నిటిని శివకేశవ కుటుంబానికి అందించే బాధ్యత నాది అని భరోసా కల్పించారు. అలాగే దహన సంస్కారాల కోసం లక్ష రూపాయలు నగదును జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా బాధితుని కుటుంబానికి వారి గ్రామం నందు ఈరోజు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రమాద బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన తెలిపారు.

## రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌ను కలిసిన ఏపీ స్టేట్ ముతవల్లిల అధ్యక్షుడు అల్ హాజ్ కే.ఎం షకిల్ షఫీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ ని కలిసిన ఏపీ స్టేట్ ముతవల్లిల అధ్యక్షులు అల్ హాజ్ కే.ఎం షకిల్ షఫీ. గురువారం విజయవాడ నగరంలోని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ ని విజయవాడ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ముతల్లిల అధ్యక్షులు అల్ హాజ్ కే.ఎం షకిల్ షఫీ మరియు ముతవల్లిలు ముస్లిం మత పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్ర వాక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజిజ్ చాలా చక్కగా అందరికీ సమాధానాలు ఇచ్చి ఆశ్చర్య చేకితులను చేశారు. ముతవల్లిల సమస్యలు ఆదాయ వనరులు పెంపి చేసే ప్రణాళిక చేయాలన్నారు మరియు కోర్టులలో మొరుగుతున్న కేసుల పరిష్కారం వంటి అనేక విషయాలపై చర్చించారు. అజీజ్ తనదైన శైలిలో అందరికీ న్యాయం చేస్తానని అందరినీ కలుపుకొని పోతానని చెప్పడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, మత పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు. మరొకసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి శ్రీ నారా లోకేష్ కి పి ఫారూఖ్ కి షరీఫ్ సాబ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కదిరి ఉబెదుల్లాహ్, అంగడి ఈసాక్, షౌకత్ ఖాన్, జెమ్ బాషా, జఫ్ఫార్, సమిల్లాహ్, శామీర్, కరీముల్లా, మైనుద్దీన్, షబ్బీర్, రహీమ్, రుక్మాన్, తాహిర్, బాబా, చందు, సులైమన్, సాయి, పాల్గొన్నారు.



## ఎంపీ అంబికా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అహుడా చైర్మన్ టీసీ వరుణ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ఎంపీ నివాసంలో అహుడా చైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీసి వరుణ్ అంబిక లక్ష్మీనారాయణ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై అంబిక లక్ష్మీనారాయణ పార్లమెంట్లో తన గళం వినిపిస్తూ పలు సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని కొనియాడారు. ప్రజల మనిషి అయిన అంబికా లక్ష్మీనారాయణ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని టీసి వరుణ్ అభిలాషించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, యువ నాయకులు చైతన్య కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి ఇండ్ల కిరణ్ కుమార్, సిద్దు, జిల్లా సహాయ కార్యదర్శి అవుకు విజయ్ కుమార్, నగర కార్యదర్శి శ్రీ కుమ్మర మురళి, నాయకులు సాయి, హిదాయత్, ఉదయ్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను తాడేపల్లి లోని మంత్రి ఛాంబర్ నందు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కలిశారు. సందర్భంగా మంత్రి కి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, కదిరి నియోజక వర్గంలో చేపడుతున్న అభివృద్ధిని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, న్యాయవాది ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం




హిందూపురం మేజర్ న్యూస్: సీనియర్ పాత్రికేయులు మల్లికార్జున గత 30 ఏళ్లుగా హిందూపురంలో వివిధ దినపత్రికల్లో పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం స్థానిక జర్నలిస్టులు హిందూపురం ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త శ్రీనివాసరావు కు తెలపడంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తరపున ఆ కుటుంబానికి రూ.10,000 రూపాయలను అందజేశారు. టీవీ5 రిపోర్టర్ అంజిన మూర్తి చేతుల మీదుగా స్థానిక ప్రెస్క్లబ్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామాంజనేయులు కి నగదును అందించడం జరిగింది. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు హిందూపురం జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. నగదు మొత్తాన్ని మల్లికార్జు ప్రసాద్ కుటుంబ సభ్యులకు అందజేస్తున్నట్లు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తెలిపారు.

## బంగారు తాళిబొట్టు వితరణ



పరిగి మేజర్ న్యూస్:నూతన వధూవరులకు బీజేపీ పరిగి మండల కన్వీనర్ బంగారు చంద్ర గురువారం బంగారు తాళి బొట్టు బహూకరించారు. తన స్వగ్రామమైన కోడిగేనహల్లి పంచాయతీ సుబ్బరాన్నపల్లి లో వివాహం చేసుకునే పేద జంటలకు ఉచితం గా తాళిబొట్లను పంపిణీ చేయడం ఆనవా యితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో సుబ్బరాయని పల్లికి చెందిన నారాయణప్ప లక్ష్మీదేవి కుమార్తె వివాహం జరుగుతుందన్న సంగతి తెలిసి వారి గ్రామానికి వెళ్ళి తాళిబొట్టును అందజేశారు.

## విద్యార్థులకు యాంటీ డ్రగ్‌పై అవగాహన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా పోలీసులు కళాశాలలు/పాఠశాలల విద్యార్థులకు " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై అవగాహన చేశారు. ఈసందర్భంగా ఆయా సి.ఐ/ ఎస్సైలు విద్యార్థులతో మాట్లాడారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండీ సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాదు తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని సి.ఐ/ఎస్సై లు తెలియజేశారు.

## ఘనంగా హిందూ ముస్లిం సోదర దినోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలోని రహమత్ పురం లో ఇఖ్రా ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల లో హిందూ ముస్లిం సోదరుల సారథ్యం లో హిందూ ముస్లిం సోదర దినోత్సవం అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో ఇఖ్రా ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆఖీబ్ టిప్పు మరియు షాకిరా వారి సంయుక్త అధ్యక్షత న ఘనంగా జరిగింది. అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు హిందూ ముస్లిం సోదరభావం మత సామరస్యం పరమత సహనం పై ప్రసంగాల పోటీలో పాల్గొని ప్రసంగించి మత సామరస్య అవార్డు పురస్కారాలు ప్రశంసా పత్రాలు పుర ప్రముఖులు డాక్టర్ అయేషా కంటి వైద్యనిపుణులు డాక్టర్ అఫ్తాబ్ చిన్న పిల్లల వైద్య నిపుణులు న్యాయవాది ఉద్యమ నాయకురాలు నవేరా రహ్మాన్, చేనేత కార్మిక నాయకుడు అన్నదాత ఏసీ. నాగరాజు, చైతన్య గంగిరెడ్డి, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ చేతుల మీద విద్యార్థులు పురస్కారాలు అందుకొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఉరి కంబమెక్కిన షహీద్ అశ్వాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ ల వర్ధంతిని పురస్కరించుకొని దేశంలో హిందూ ముస్లిం ల ఐక్యత ను కోరుకొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇస్మాయిల్, అల్ అమీన్, ప్రధానోపాధ్యాయులు రియాజ్, ఉబెదుల్లా హుసేన్, ఆడిటర్ జబీ, బ్రాహ్మణ సంఘం మురళీ దేశాయ్, మైనార్టీ నాయకుడు జుబేర్ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

**– అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఇందన పొదుపుపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న విద్యుత్ అధికారులకు తెలియజేశారు. ఇందన పొదుపు వారోత్సవాల భాగంగా అవగాహన ర్యాలీని బుధవారం పాతవూరు పవర్ ఆఫీస్ కార్యాలయంలో అవగాహన ర్యాలీని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్వో మలోలాలు ముఖ్య అతిథులు హాజరై జెండాను ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా తిరిగి పవర్ ఆఫీసు కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్వో మాలాల మాట్లాడుతూ మాట్లాడుతూ ఇళ్లల్లోనూ, పరిశ్రమలు, వ్యాపార దుకాణాల్లో విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం ద్వారా భవిష్యత్తుకు కొరత లేకుండా అధిగమించవచ్చునని తెలిపారు. విద్యుత్ పొదుపుపై పాఠశాలల్లో విద్యార్థులకు, పరిశ్రమల కేంద్రాల్లో విస్తృత్తంగా అవగాహన కల్పించేలా సదస్సులు, ప్రచారాలు చేపట్టాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్‌కుమర్, సీనియర్ అకౌంటు ఆఫీసర్ బాలాజీ వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జె.వి. రమేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమర్షియల్ రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-1 చంద్రశేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్-2 శ్రీనివాసులు, డిప్యూటీ డ్యూటీ ఇంజనీర్ ఈస్ట్ రఘు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.ఆర్.టి మేఘ రాజు, అసిస్టెంట్ ఇంజనీర్లు, జూనియర్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లు, జూనియర్ అకౌంట్ ఆఫీసర్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, విద్యుత్ స్టాఫ్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా గురు సన్మాన సభ

**– ముఖ్యఅతిథిగా విచ్చేసిన అహుడ చైర్మన్ టిసి వరుణ్.. – కరతాల ధ్వనులతో స్వాగతం పలికిన విద్యార్థులు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విద్యార్థులు అంటే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అమితమైన ప్రేమ అని అహుడా చైర్మన్ టిసి వరుణ్ అన్నారు. అనంతపురం హౌసింగ్ బోర్డ్ శ్రీ చైత న్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో గురు సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అహుడా చైర్మన్ టీ. సి.వరుణ్, ఏ.జీ.ఎం సుబ్బారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరతాల ధ్వనులతో టీసీ వరుణ్ కు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లా డుతూ.. ఉపాధ్యాయులు లేకుంటే ఏ రంగం అభివృద్ధి చెందదన్నా రు. విద్యాబుద్ధులను నేర్పి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర గణనీయమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ విషయ నిపుణులైన ఉపాధ్యాయులకు 2023-24 లో 598 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించడానికి దోహదపడిన ఉపాధ్యాయుల కు పురస్కారాలను, నగదు బహుమతిని ముఖ్యఅతిథిగా విచ్చేసిన టి.సి వరుణ్ చేతుల మీదుగా అందించారు. అధ్యాపకులు వారి అనుభవాల ను మాట పాట పద్య కవితల రూపంలో విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపల్ షమీనా, అకాడమిక్ కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, ఇర్షాద్, తిరుమలేష్, నాగభూషణం డీన్ సత్యనారాయణ,చంద్రమోహన్, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్స్ , డీన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డికి నంది చిత్రపటం బహూకరణ



హిందూపురం మేజర్ న్యూస్ : తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా లేపాక్షి మండలం వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, వైసిపి నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నంది మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా లేపాక్షి మండల వైస్ ఎంపీపీ అంజన రెడ్డి ఆధ్వర్యంలో మండల వైసీపీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఖండిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని జగన్మోహన్ రెడ్డి సూచించారు. ప్రతి వాడ వాడ వైసిపి ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి ప్రస్తుత కూటమి ప్రభుత్వం అరాచక పాలను గూర్చి ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

## రెండవ రోజు హనుమ్మాన్ చాలీసా పారాయణ పోటీలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలో లలిత పరిషత్ హాలులో హనుమాన్ చాలీసా ప్రచార సమితి ,శ్రీ పవన యువజన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ పోటీలు రెండవ రోజు కొనసాగాయి. హనుమాన్ చాలీసా వ్యక్తిగత మరియు గ్రూపు విభాగంలో నిర్వహించిన పోటీలకు నగరంలో వివిధ పాఠశాల నుంచి దాదాపు 56 పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ప్రమోద్ స్వామి మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పోటీలు గత రెండు రోజులుగా నిర్వహించడం జరుగుతుం దన్నారు. నవసమాజ స్థాపన కోసం నేటి విద్యార్థులు రేపటి మంచి పౌరులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడ తాయన్నారు. జనవరి 4వ తేదీ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం లో విజేతలందరికీ బహుమతులు ప్రధానం చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద వేణు, సంకు వేణుగోపాల్, ఆర్యవైశ్య యువజన నాయకులు శబరి, ఆకుల రాఘవేంద్ర,గల్లా హర్ష, హర్షద్ జైన్, ఎస్కే యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ సుధాకర్ బాబు, సంధ్యా మూర్తి,హనుమాన్ చాలీసా ప్రచార సమితి సభ్యులు వకిల్ మురళి, సత్యనారాయణ, వెంకటేశ్వరప్రసాద్ , శ్రీధర్, మల్లికార్జున, కుమార్,పవన్ కుమార్,ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులు పుల్లారెడ్డి సుబ్బారెడ్డి, రవిశంకర్, మధుసూదన్ రెడ్డి, ఏడిపీఎస్ఏ రవి చంద్రారెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్:- అనంతపురం పట్టణంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కల్లూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకు లు మాజీ సర్పంచ్ నరసింహమూర్తి , మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ ,నాయకులు రిక్షా నరసింహప్ప, చెన్నప్ప ,నంజుండ ,మగ్గం మూర్తి, మల్లె రెడ్డి పల్లి చౌడప్ప తదితరులు ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ కు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# రైల్వే ప్రయాణికుల భద్రతే అధికారుల లక్ష్యం

**- ఆల్ ఇండియా డిజి ఆర్‌పిఎఫ్ అధికారి మనోజ్ యాదవ్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రైల్వే ప్రయాణికుల భద్రతే రైల్వే అధికారుల యొక్క ముఖ్యముగా తమ విధులను కొనసాగించాలని ఆల్ ఇండియా డీజీ ఆర్పిఎఫ్ అధికారి మనోజ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం ఆర్పిఎఫ్ సీఐ. బోయ కుమార్ పలు విషయాలను మీడియా ద్వారా తెలియజేప్పాలన్న కేంద్ర అధికారుల ఆదేశం మేరకు ప్రజలకు తెలియజేశారు. అనంతరం బోయ కుమార్ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలలో గల ఆర్పిఎఫ్ జి ఆర్ పి డిజిపి లెవెల్ లోని అధికారులు అందరికీ కూడా సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రయాణికుల భద్రత, రైల్వే భద్రత, ప్రమాద రహిత రైల్వే స్టేషన్గా నిర్వహణ, రైల్లో సురక్షిత ప్రయాణం, దేశవ్యాప్తంగా జరిగిన నేరాలను ఎలా అదుపు చేయాలన్న పలు అంశాలపై పూర్తి వివరణతో తెలియజెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని రైల్వే జిఆర్పీల పాత్ర, రైల్వే భద్రత కోసం కొత్త బెంచ్ మార్కులను సెట్ చేయడం కొనసాగించాలని తెలిపారు. అదేవిధంగా అక్కడ పాల్గొన్న అధికారులందరూ కూడా ప్రయాణికుల భద్రతపై ప్రధాన ప్రాధాన్యత ఇస్తామన్న హామీతో సమావేశం ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశంలోని ఆర్పిఎఫ్, జి ఆర్ పి, డిజిపి లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

## రబి పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోండి

**- అగ్రికల్చర్ ఆఫీసర్ ముస్తాఫా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామ రైతు సేవ కేంద్రం నందు రబీ సీజన్ కు సంబందించిన పంటలకు క్రాప్ ఇన్స్యూరెన్స్ ప్రీమియం చెల్లించి,మీ సేవ కేంద్రం లేదా కస్టమర్ సర్వీస్ సెంటర్ నందు ఇన్స్యూరెన్స్ చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ముస్తఫా రైతులకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పంటల వారీగా వివరములు తెలుపుతూ, వేరుశనగ రూ.480లు ఎకరాకు, వరి రూ.638లు ఎకరాకు, మామిడి – రూ.1800లు ఎకరాకు, అంతేకాకుండా టొమాటో రూ.1600లు ఎకరాకు చెల్లించి, ఇన్స్యూరెన్స్ కు డిసెంబర్ 31 వ తారీఖు లోపు దరఖాస్తు చేసుకోవాల్సింది గా తెలియచేశారు. అలాగే కంది పంటను పరిశీలించి నల్లి కోసం మెజిస్టర్ 1.5గ్రాం/లీటర్ నీటికి స్ప్రయింగ్ చేసుకోవాల్సింది గా తెలియచేశారు, కార్యక్రమం లో మండల కన్వీనర్ రాఘవ రెడ్డి, అజయ్, స్కూల్ చైర్మన్ – సీళ్ళ ఆనంద, గోవిందా రెడ్డి, జయచంద్ర రెడ్డి, చంద్రాయుడు, వీహెచ్ఏ. భార్గవ్, ఏఐసీ ఇన్స్యూరెన్స్ కంపెనీ ప్రతినిధి చాంద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## మానవతా విలువలు పెంచేందుకు కృషి చేయాలి

**- తారక్ చేయూత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మానవతా విలువలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తారక్ చేయుట ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తారక్ చేయూత ట్రస్ట్ గత కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలను చేస్తోందని, కరోనా సమయంలో తాము చేపట్టిన సేవా కార్యక్రమాలకు ఎంతోమంది దాతలు ముందుకొచ్చి మాకు సహకరించడం మాకు ధైర్యాన్ని ఇచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగానే ధర్మవరం పట్టణంలోని శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ యొక్క కుమార్తె ఆశ శ్రీ పుట్టినరోజు సందర్భంగా, తారక్ చేయుట ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణములోని రాజేంద్రనగర్లో గల అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానముతో పాటు దుప్పట్లు కూడా వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. దాతలు ముందుకు వస్తే మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. అనంతరం డాన్స్ మాస్టర్ బాబు బాలాజీ మాట్లాడుతూ తారచయిత ట్రస్ట్ యొక్క సేవలు అనన్యమైనవని, దాతలు తమకున్న దానిలో ట్రస్ట్ వారికి సహకరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం అనాధాశ్రమ నిర్వాహకులు తారక్ చేయిత ట్రస్ట్ వారికి, డాన్స్ మాస్టర్ బాబు బాలాజీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్ష శ్రీ, రామ లాలీత్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యపానం వలన జీవితాలను నాశనం చేసుకోవద్దు

**-సొసైటీ కార్యనిర్వహణ అధికారి కాంచన**

**రామగిరి మేజర్ న్యూస్:** మద్యపానం వలన జీవితాలను నాశనం చేసుకో వద్దు అని మహిళ సొసైటీ కార్యనిర్వహణ అధికారి బి కాంచన తెలియజేశారు. గురువారం రామగిరి మండలం కొత్తగేరి గ్రామంలో మహిళా శక్తి సొసైటీ అధ్యక్షురాలు సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది,పాలకవర్గం సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాల పాత్ర గురించి,మద్యపానం వలన కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నాము అనే విషయాలపై ఒక నాటిక ప్రదర్శించడం జరిగింది. అలాగే సొసైటీ కార్యనిర్వహణాధికారి కాంచన సమాజంలో మహిళల యొక్క పాత్ర గురించి, మహిళలు సమాజంలో ఎలా అభివృద్ధి చెందాలి పురుషులతో సమానంగా అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలని, బాల్య వివాహాలను అరికట్టాలని వంటి విషయాలను గూర్చి క్లుప్తంగా వివరించి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితులుగా టింబక్టు నుండి పావని, మహిళా శక్తి సొసైటీ సిబ్బంది, మహిళలు హాజరు కావడం జరిగింది.



## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన జడ్పిటిసి డిసి అశోక్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మాస్టర్ యువర్ జడ్పిటిసి డిసి అశోక్ గురువారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేశారు. మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి పార్టీ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తానని ఇక్కడ జరుగుతున్న సమస్యలు స్థితిగతులపై ఆయనకు వివరించినట్లు తెలిసింది. ప్రతి ఒక్కరిని ఐకమత్యంతో కలుపుకొని పార్టీ బలోకానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారన్నారు. పార్టీకి అండదండ కార్యకర్తలేనని వివరించారు. ఇప్పటినుండి ప్రజా సమస్యలపై హాజీలేని పోరాటాలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా డిమాండ్ చేయాలని గళం వినిపించాలని తెలిపినట్లు తెలిసింది. ఈ సందర్భంగా జిల్లా నియోజకవర్గ అధ్యక్షురాలు శ్రీ చరణ్, డిసి అశోక్ తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

## మండలంలో అత్యధికంగా కంది పంట సాగు



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కంది పంట సాగు అద్భుతంగా సాగుతుందని మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి తెలిపారు. మండలంలో రైతులు సుమారు 6020 వేల ఎకరాల్లో కంది పంటను సాగు చేశారని ఇందులో జూన్ నెలలో 4వేల ఎకరాలు జులై నెలలో 2020వేల ఎకరాల్లో విత్తనం వేశారని ఏవో తెలిపారు. ప్రస్తుతం జూన్ నెలలో విత్తన కంది పంట కాయ ఎదుగుదల దశలో ఉండగా జూలై నెలలో విత్తన పంట పూత దశలో ఉందన్నారు అయితే వాతావరణ పరిస్థితులు కారణంగా కొన్ని ప్రాంతాల్లో మరొక మచ్చల పురుగుల ఉధృతం గమనించామని. ఈ సమస్యను నివారించాలంటే కంది సాగు చేసే రైతులు అసిఫేట్ 1 గ్రాము/లీ., తాయోడికార్బ్ 1.5 గ్రాము/లీ. లేదా ఫ్లూబెండమైడ్ 0.3 మీ. లీ/లీ. తో పాటు డై క్లోరోవాస్ 1 మీ. లీ /లీ. నీటికి కలిపి పిచికారి చేయాలని ఏవో ఓబిరెడ్డి సూచించారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై

**-కృతజ్ఞతలు తెలిపిన కొట్టాల గ్రామ రైతులు..**



**రామగిరి మేజర్ న్యూస్ :** ఇటీవల పామిడి మండలం లోని జి కొట్టాల గ్రామంలో పశుగ్రాసం అగ్నికి ఆహుతి అయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ బాధిత రైతు సుదర్శన్ యాదవ్ కు డెటభై వేలు విలువ చేసే ఐదు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా మానవత్వం చాటుకున్న రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ను గురువారం పామిడి మండలం, జి కొట్టాల గ్రామ రైతులు రామగిరిలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఎస్ఐ సుధాకర్ యాదవ్ ను శాలువాతో సన్మానించి కష్టకాలంలో ఆదుకున్నందుకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరంధామయాదవ్, పామిడి మండలం జి కొట్టాల గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ




**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పై గురువారం ఎంపీడీవో రామకుమార్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్, హార్టికల్చర్, మహిళా పోలీసులు, ఏఎన్ఎం లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో ఆర్ డి గోవిందప్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్స్ సూర్య కుమార్, వెలుగు ఏపీఎం విశ్వనాథ్, మెడికల్ హెల్త్ సూపర్వైజర్ గిరినాథ్, పంచాయతీ కార్యదర్శి ముత్యాల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలందరూ కూడా సత్ ప్రవర్తనతో మెలగాలి

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి శివప్రసాద్ యాదవ్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సబ్ జైల్లో ఉన్న ఖైదీల అందరూ కూడా సత్ప్రవర్తనతో మెరగాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ–అనంతపురం కార్యదర్శి జి. శివప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మారంలో ఉన్నటువంటి సభ్యులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి ఖైదీలతో సమావేశాన్ని నిర్వహించి, వారికి గల వసతులు, సౌకర్యాలపై నేరుగా మాట్లాడారు. అనంతరం ఖైదీలకు లాయర్లు ఉన్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 70 సంవత్సరాలు పైబడిన వయసుగల వారు కూడా ఉన్నారా అని వారు ఆరా తీశారు. అనారోగ్య సమస్యలు ఏమైనా ఉంటే, సబ్ జైల్ సూపర్డెంట్ ద్వారా డాక్టర్స్ ని పిలిపించుకొని, వైద్య చికిత్సలు అందించుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. తదుపరి ఖైదీల గదులు, వంటగది, సబ్ జైలు పరిసరాలను వారు పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని జైల్ సూపర్డెంట్ కు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపర్డెంట్ బ్రహ్మారెడ్డి, న్యాయవాదులు బాలసుందరి ,మోహన్ ప్రసాద్, ప్యారా లీగల్ వాలంటరీ షామీర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం..



మడకశిర మేజర్ న్యూస్:ప్లాస్టిక్ రహిత మడకశిరగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ అన్ని చర్యలు చేపట్టింది ఇప్పటికే వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంది.. ఇందులో భాగంగా గురువారం రోజు మడకశిర పట్టణంలో పలు వ్యాపార సంస్థలలో మడకశిర పట్టణ మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు అనంతరం వ్యాపార సంస్థల యజమానులకు మరియు చిరు వ్యాపారస్తులకు ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనర్థాల గురించి అవగాహన కలిగించారు ఈ కార్యక్రమం లో మడకశిర పట్టణ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ స్కూళ్లలో ఆర్బీఎస్కే ఆరోగ్య పరీక్షలు



నల్లమాడ, మేజర్ న్యూస్:రాష్ట్రీయ బాల స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని అంగన్వాడి పాఠశాల నందు రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దీప్తి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ మండలంలో అంగన్వాడీ సెంటర్లలో 2,276 మంది ఉన్నారని, అందుకు గాను గురువారం వైద్య శిబిరాల ద్వారా 1,498 మంది పిల్లలకు స్క్రీనింగ్ చేయడం జరిగిందని అందులో పుట్టుకతో వచ్చిన లోపాలు గల పిల్లలను ఇద్దరిని గుర్తించడం జరిగిందన్నారు. వారికి చికిత్స అవసరమైన టువంటి ఐదు మంది పిల్లలను మరొక ఆసుపత్రికి వైద్య చికిత్సలు నిర్వహించడం కోసం పంపించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా పాఠశాలల్లో 3265 మందికి గాను 1082 మందికి ఇప్పటికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని వివరించారు. అందు లో పుట్టుకతో వచ్చిన లోపాలు పదిమందికి మరియు చికిత్స అవసరమైన పిల్లలకు ముగ్గురికి మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేయడం జరిగిందని డాక్టర్ దీప్తి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడనహళ్లిలో ఎస్ఎస్సీ మోడల్ ప్రశ్నపత్రాల విడుదల..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలో గల గౌడనహళ్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు గురువారం యుటిఎఫ్ రూపొం దించిన ఎస్ఎస్సీ పరీక్షల మోడల్ ప్రశ్నపత్రాల ను యుటిఎఫ్ అధ్యక్షులు వి,యన్, మాలింగప్ప, జిల్లా అధ్యక్షులు కే,భూతన్న,హెడ్మాస్టర్ పీ,వీ,నరేంద్ర , ఇతర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎస్ఎస్సీ మోడల్ టెస్ట్ పేపర్స్ ను విడుదల చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వీరితోపాటు యుటిఎఫ్ నాయకులు,ఈ నరసింహమూర్తి,బి నరసింహమూర్తి, శ్రీ నరసింహమూర్తి, ప్రమీద, కవిత, అనురాధ,సి, అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డా. బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇ నయతుల్లా సారాధ్యంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కో ఆర్డినేటర్ యం.ఇ. కిఫాయతుల్లా ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆశయాలను కొనసాగిద్దాం అని నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.



# ఉత్సాహభరితంగా పోలీస్ క్రీడలు

**- కబడ్డీ ఫైనల్ పోటీల్లో విజేతగా డిఆర్ఎ ఆర్మ్ రిజర్వుడ్ - వాలీబాల్ ఫైనల్ పోటీలో విజేతగా ధర్మవరం సబ్ డివిజన్**



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా లో రెండవ రోజు పోలీస్ క్రీడల్లో వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో క్రీడాకారుల మధ్య అత్యంత ఉత్కటంగా ఉత్సాహభరితంగా పోటీలు కొనసాగాయి. పోలీస్ క్రీడల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న పాల్గొంటూ క్రీడాకారుల ను ఉత్తేజపరుస్తున్నారు. అన్ని విభాగాల్లో క్రీడకారులు ఎంతో ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. మహిళా విభాగంలో జరుగుతున్న టెన్నికాట్ ఆటలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. మహిళా పోలీసులతో కలిసి కొద్దిసేపు ఈ టెన్నికాట్ క్రీడను ఆడుతూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. వాలీబాల్ పోటీల్లో ధర్మవరం సబ్ డివిజన్, ఆల్ వింగ్స్ మధ్య జరిగిన ఫైనల్ పోటీల్లో ధర్మవరం సబ్ డివిజన్ జట్టు విజేతగా నిలవగా, రన్నర్స్ గా ఆల్ వింగ్స్, జట్టు నిలిచింది. అదేవిధంగా కబడి ఫైనల్ పోటీల్లో ధర్మవరం సబ్ డివిజన్, జిల్లా ఆర్మ్ రిజర్వుడు జట్ల మధ్య జరిగిన పోటీల్లో జిల్లా డిఆర్ఎ ఆర్మ్మ రిజర్వుడు జట్టు విన్నర్స్ గా, ధర్మవరం సబ్ డివిజన్ టు రన్నర్స్ గా నిలిచాయి. ఈ క్రీడలను జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో పోలీసు ఉద్యోగులకు మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో క్రీడ స్ఫూర్తిని కల్పించేందుకు స్థానిక పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోలీసు స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్ రెండువ రోజు గురువారం ఉత్సాహంగా జరిగాయి. జిల్లా పోలీసు శాఖలో పని చేస్తున్న ధర్మవరం, హిందూపురం, కదిరి, పుట్టపర్తి, పెనుగొండ సబ్ డివిజన్లు, ఆర్మడ్ రిజర్వు, విభాగాలకు చెందిన పోలీసు జట్లు ఉత్సాహభరితంగా ఈ స్పోర్ట్సు మీట్ లో పాల్గొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ హోదాలతో తారతమ్యం లేకుండా ఎంతో ఉత్సాహంగా వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని, తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. గేమ్స్ విభాగాలలో కబడ్డీ, వాలీ బాల్, త్రో బాల్, టెన్ని కాట్, స్పోర్ట్స్ విభాగాలలో 100, 400 మీటర్లు పరుగు, ఇతర క్రీడలులో మహిళా, పురుషలకు వేరు వేరుగా నిర్వహించగా పోలీస్ క్రీడకారులు ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క ప్రతిభను కనబరిచారు. ఈ క్రీడలు రేపటితో ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, ఎస్బిసిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ఐలు, వలి, మహేష్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, పీడీలు రామకృష్ణ, వెంకటేష్ ఆర్ఎస్ఐలు, వీరన్న ప్రదీప్ సింగ్, ప్రసాద్, వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకుల నిరసన




కదిరి టౌన్,మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సిద్దయ్య శెట్టి పరీక్ష పేపర్స్ పాఠశాలకు తీసుకెళ్తూ రంగంపేట వద్ద ప్రమాదానికి గురై మృతి చెందడం జరిగింది. ఉపాధ్యాయుడు మృతి కి బాధ్యులు ఎవరని గురువారం పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఉపాధ్యాయుడు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. మాట్లాడుతూ పేపర్ లీక్ కాకుండా చూసుకోవడం పూర్తిగా ప్రభుత్వం బాధ్యత మాత్రమే అవుతుందని అది ఉపాధ్యాయులు తప్పిదం కాదన్నారు. ప్రభుత్వం భవిష్యత్తు లో పరీక్ష పేపర్స్ పాఠశాలకు సరఫరా చేసే విధంగా చెట్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు కచ్చితంగా మానుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జయచంద్ర రెడ్డి, సుధాకర్ కోశాధికారి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నారాయణస్వామి, జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి సభ్యులు మల్లికార్జున, భాష, సునీల్ కుమార్, రవి వర్ధన్ రెడ్డి, మనోహర్, బాలాజీ నాయక్ సంతోష్, రమణా నాయక్, లక్ష్మీప్రసాద్, ఖాదర్ బాషా, నాగరాజు, బ్రహ్మేంద్ర , హనీఫ్, మంగమ్మ,రమేష్, బాబు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ అంబికాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శిరిశాల రాంబాబు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత అధికారి ప్రతినిధి శిరిశాల రాంబాబు మర్యాదపూర్వకం గా కలసి పుష్పగుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శిరిశాల రాంబాబు మాట్లాడుతూ అనంతపురం జిల్లా అభివృద్ధికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శిరిశాల అంజి ,శిరిశాల మల్లికా మోతి ,లోకేష్ ,పవన్ ,చిట్టి పాల్గొన్నారు.

## కోడిపల్లిలో రెవిన్యూ సదస్సు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** కోడిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో గురువారం మండల తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా మ్యుటేషన్స్ కొరకు 05 దరఖాస్తులు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ 01 దరఖాస్తు సర్వేకు 03 దరఖాస్తులు క్యాస్ట్ సర్టిఫికెట్ కొరకు 04 దరఖాస్తులు మొత్తం మీద 13దరఖాస్తుల అందినట్లు తహసీల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరె ప్రమీల, ఎంపిటిసి గంగాధర్, మాజీ సర్పంచులు, జయకృష్ణ రెడ్డి, జనార్ధన్, హరి, లక్ష్మణ మూర్తి డీలర్ రాజశేఖర్, గ్రామ ప్రజలు రెవిన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## అరుదైన గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్న ఆరుద్ర శ్రీనివాస్



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గందోడువారిపల్లికి చెందిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆరుద్ర శ్రీనివాసులుకు పద్మభూషణ్ గుర్రం జాషువా గారి స్మారక కళాపరిషత్ వారి అంతర్జాతీయ సాహిత్య సాంస్కృత సేవా సంస్థ విజయవాడ వారు ఎస్సీ ఎస్టీలకు ఆయన చేసిన సేవలను గుర్తించి విజయవాడలో ఠాగూర్ గ్రంథాలయం హాల్ నందు సన్మానించి గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం లోనే సేవాదృక్పథముగల వాడినని ఉన్నత చదువులు అభ్యసించడంతోపాటు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి లో విజయవాడలోనే అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ గా సేవలు అందించారన్నారు. కలల పట్ల ఎంతో ప్రఖ్యాతిగాంచిన, ముఖ్యంగా శ్రీ పద్మశ్రీ ఘంటసాల పాటలకు పెట్టింది పేరు ఎన్నో అద్భుత గీతాలు పాడానన్నారు. కళా రంగం కోసం తన సొంత నిధులతో కర్నూలు జిల్లాలోనే ప్రభుత్వ ఆసుపత్రి నందు కళా మండపం నిర్మించడం జరిగిందన్నారు. తనకల్లు మండలం లోని మార్పురివాండ్లపల్లి నందు వెలసిన జోడు గుల్ల గంగమ్మ దేవాలయం ప్రాంగణంలో ఒక కళా మండపం కూడా నిర్మించడం జరిగిందన్నారు. డాక్టరేట్ అందుకున్న శ్రీనివాసులకు మండలంలో హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# పరిశ్రమల స్థాపనకు చర్యలు చేపట్టాలి : కలెక్టర్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** నూతన పరిశ్రమల స్థాపన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ అమలు చేస్తున్న తరుణంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ,ఎపిఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు-పారిశ్రామిక వాడల ఏర్పాటుకు తీసుకున్న చర్యలు ప్రగతి అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజన్ ఆంధ్ర ప్రదేశ్ -2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల్లో పరిశ్రమల స్థాపన పాత్ర కూడా అధికంగా ఉండబోతుందని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్లు 67 ,68 ,69 , 70, 71 ,89 విధి విధానాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. నూతనంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో అర్హులైన లబ్దిదారుల పేర్లను తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలని ఆదేశించారు. ప్రతినెల పరిశ్రమల స్థాపనకు సంబంధించి అవగాహన సదస్సులు నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న క్లస్టర్ల యాజమాన్యాలు అభివృద్ధి సౌకర్యాలు పొందడం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పిఎంఈజిపి పథకాన్ని నిరుద్యోగ యువత లబ్ది పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ పారిశ్రామిక వాడల్లో పరిశ్రమల స్థాపన కొరకు ప్రస్తుతం లభ్యమవుతున్న భూముల వివరాలను అధికారుల ద్వారా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎమ్ఎస్ఎంఈ పార్కుల స్థాపనకు ప్రైవేట్ యాజమాన్యం ఆధ్వర్యంలో పరిశ్రమల స్థాపనకై భూ కేటాయింపులు చేపట్టవచ్చునని, దీనికి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక రాయితీలు కల్పించబడతాయని, రైతులు, భూస్వాములు, పెట్టుబడిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు జీవో నెంబర్ 69 కి సంబంధించి పెట్టుబడి రాయితీ 25% నుంచి 35% వరకు ఓసి ,ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీ ,మహిళలకు అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్ రాయితీ యూనిట్ కి ఒక రూపాయి చొప్పున ఎస్జిఎస్టి అమ్మకం పన్ను రాయితీ 5 సంవత్సరాల పాటు రీఎంబర్స్మెంట్ కూడా తిరిగి చెల్లింపు సౌకర్యమును ప్రభుత్వం కల్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ 5 సంవత్సర కాలంలో పరిశ్రమల స్థాపన మరియు పారిశ్రామిక వాడల ఏర్పాటుకు సంబంధించి లక్ష్య సాధన జరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల విస్తరణ అధికారి సంజీవ రాజు, ఏపిఐఐసీ జోనల్ మేనేజర్ సుహానా సోని లు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ఫైనల్‌కు చేరిన ఎస్ఎస్‌బిఎన్ కళాశాల క్రికెట్ జట్టు

- హోరాహోరీగా ఎస్కే యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు
- సెమీ ఫైనల్‌లో సత్తా చాటిన ఎస్ఎస్‌బిఎన్ కళాశాల జట్టు - 154 పరుగులతో అద్భుతంగా రాణించిన అర్జున్ టెండూల్కర్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** యస్వీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్కె యూనివర్సిటీ అంతర్ కళాశాల జరిగిన క్రికెట్ టోర్నమెంట్ సెమీ ఫైనల్ పోటీలు ఆర్డీటీ మైదానంలో నిర్వహించడం జరిగింది. మొదటి మ్యాచ్ బ్లూ మూన్ డిగ్రీ కళాశాల కదిరి శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీ ఏటీపీ మధ్య జరిగిన పోరులో బ్లూ మూన్ కదిరి 251 /7 (20 overs ),సాయి ప్రణీత్ 162 పరుగులు ,శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీ 71 /10 (8 .4 overs), మని 36 పరుగులు. బ్లూ మూన్ డిగ్రీ కళాశాల, కదిరి 180 పరుగుల తేడాతో గెలుపొందింది. రెండోవ సెమీ ఫైనల్ మ్యాచ్ ఎస్ ఎస్ బి ఎన్ , యస్వీ డిగ్రీ కళాశాల ఏటీపీ మధ్య జరిగిన పోరులో ఎస్ ఎస్ బి ఎన్ 252 /2 (20 overs), అర్జున్ టెండూల్కర్ 150 పరుగులు,జయకృష్ణ 54 పరుగులు ,యస్వీ డిగ్రీ కళాశాల 108 /10 (7 .3 ,లోహిత్ 22 పరుగులు ,మహేష్ 24 పరుగులు, ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజ్ 144 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ కార్యక్రమంలో డా.జీ వెంకటానాయుడు రెక్టార్, ఎస్.కె. విశ్వవిద్యాలయం అనంతపురము,కన్వీనర్ డా. బి.జెస్సీ సెక్రటరీ స్పోర్ట్స్, కళాశాల చైర్మన్ సి. సోమశేఖర్ రెడ్డి , కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ౨ , ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా.ఎన్.ఏ.వి .ప్రసాద్. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.శ్రీనివాసులు నాయక్,వివిధ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు శ్రీరామ్,ప్రసాద్ క్రికెట్ క్రీడా కారులు,వివిధ అధ్యాపకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

# రైల్వే సురక్షిత ప్రయాణం పట్ల ప్రత్యేక దృష్టి ఉండాలి

## - ప్రిన్సిపుల్ చీఫ్ రైల్వే సేఫ్టీ ఆఫీసర్ కె వెంకట రమణారెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రైల్వే భద్రత తదుపరి రైల్వే ప్రయాణికుల సురక్షిత ప్రయాణం పట్ల ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక దృష్టిని సారించాలని ప్రిన్సిపుల్ రైల్వే సేఫ్టీ అధికారి కె. వెంకట రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆకస్మికంగా ధర్మవరం రైల్వే స్టేషన్, వివిధ విభాగాల కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా ధర్మవరం రైల్వే స్టేషన్ సేఫ్టీ ఆడిట్ ను కూడా తనిఖీ చేశారు. తదుపరి రైల్వే పట్టాలపై రైల్వే ట్రాకర్ కూడా పరిశీలించారు. యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైను, మెడికల్ రిలీఫ్ ట్రైను పరిశీలిస్తూ, ప్రతి ఒక్క అధికారి ప్రమాదం జరిగినప్పుడు వేణి వెంటనే ఆదుకునే విధంగా ఉండాలని తెలియజేశారు. తదుపరి గొల్లపల్లి రైల్వే గేటు ను తనిఖీ చేస్తూ అక్కడ గేట్ మెన్ కు తగిన సలహాలు, సూచనలను ఇచ్చారు. క్రూలాబీలు, వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలపై వారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైల్వే సేఫ్టీ పై అవగాహన కల్పిస్తూ, రైల్వే భద్రతకు ఎటువంటి నష్టము వాటిల్లో కూడదని, దీనికి తీసుకోవలసిన చర్యలను కూడా వివరించడం జరిగింది. జీరో యాక్సిడెంట్లు ధర్మవరం రైల్వే స్టేషన్ ఉండాలని వారు ఆదేశించారు. రైల్వే శాఖలో వివిధ విభాగాల అధికారులకు, సిబ్బందికి రైల్వే శాఖకు సంబంధించిన అన్ని విషయాలను వారు తెలియపరచారు. అదేవిధంగా సిగ్నల్ సిస్టం గదులను, స్టేషన్ మాస్టర్ గదులను, ప్రయాణికులు వేచి ఉండే గదులను పరిశీలిస్తూ, ప్రయాణికుల ద్వారా రైల్వే చేస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైల్వేలోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది అందరూ కూడా తాము తెలిపిన 20 అంశాలపై తప్పక అమలు చేస్తూ, రైల్వే శాఖకు మంచి పేరును తీసుకొని రావాలని వారు తెలిపారు. రైల్వే భద్రత అనేది మన విధులకు కీలకంగా పని చేసేలా ఉండాలన్నారు. ఎక్కడ ఇటువంటి సంఘటనలు జరగకుండా, తగిన చర్యలు తీసుకుంటూ ధర్మవరం రైల్వే స్టేషన్ కు భద్రతతో కూడిన విధులను నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం-గుంతకల్లు సుధాకర్, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ రవిచంద్రన్, స్టేషన్ మాస్టర్ నరసింహానాయుడు, ఆర్పిఎఫ్- సిఐ బోయ కుమార్, రైల్వే డివిజన్లోని అన్ని విభాగాల సూపర్వైజర్లు, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వేంకటేశ్వర రావు
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్
- అందుతున్న వైద్య సేవలపై రోగులతో ఆరా..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని శారదానగర్ పరిధిలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులతోనే ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం వారికి అందుతున్న వైద్య సేవలపై వారితో మాట్లాడి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆసుపత్రి ప్రాంగణం ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా వైద్యులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో జరుగుతున్న ఓపి వైద్య సేవలపై సంబంధిత వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించి విధులలో అలసత్వాన్ని వీడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపర్ఇంటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా సిబ్బంది సామర్థ్యం పెంపుపై శిక్షణ

**- హాజరైనా జిల్లా వ్యవసాయ శాఖ**

**అధికారి వైవి సుబ్బారావు వ్యవసాయ అధికారులు.**




**మడకశిర, మేజర్ న్యూస్ :** డివిజన్ పరిధిలోని ఐదు మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి సామర్థ్యం పెంపుపై గురువారం జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక పట్టణం లోని మహిళా సమాఖ్య కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు సేవ కేంద్రం సిబ్బంది తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయాలని ఆర్ యస్ కే సిబ్బందికి ఆయన సూచించారు . రైతులకు సిబ్బంది అందుబాటులో ఉండి, రైతులకు తగిన సలహాలు సూచనలు అందించాలన్నారు.రైతులు రాగి పంట విస్తీర్ణాన్ని పెంచాలన్నారు. రాగి పంటలో అధిక దిగుబడి సాధించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని రైతు సేవ కేంద్రం సిబ్బంది కి ఆయన సూచించారు. అనంతరం జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏ డి ఏ సనావుల్లా మాట్లాడుతూ, వేరుశనగ, మొక్కజొన్న, రాగి, వరి , కంది పంటలను ప్రకృతి వ్యవసాయం ధ్వారా రైతులు పండించాలన్నారు. పంటలలో చీడ పురుగులు మరియు ఇతర వ్యాధులకు ద్రవ, ఘన జీవామృతం వాడడం ధ్వారా పంట అధిక దిగుబడి వస్తుందని అదేవిధంగా ప్రజలకు నాన్యమైన మంచి ఆహారాన్ని అందించిన వారవుతన్నారు. అదే విధంగా ఎన్.పి.ఎస్.ఎస్ మరియు సి. యల్. యస్ యాప్ల గురించి సిబ్బందికి వివరించారు. అనంతరం సూక్ష్మనీటిపారుదల (ఏపీఎంఐపి) పిడి సుదర్శన్ మాట్లాడుతూ, బిందు సేద్యం పరికరాలు 30 వేల హెక్టార్లు సత్యసాయి జిల్లాకు మంజూరువడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో మడకశిర సహాయ వ్యవసాయ సంచాలకులు క్రిష్ణమీనన్ , సహాయ పట్టు పరిశ్రమ సంచాలకులు అధికారి రాజు, ఐదు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగికి నిత్య సురభి చేయూత



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** నందమూరి నగర్, త్యాగరాజు కాలనీ నివసిస్తున్న 32 సంవత్సరాల బాష క్యాన్సర్‌తో బాధపడుతూ వైద్యం చేయించుకుంటున్నారు. పనికి వెళ్తే గాని పొట్ట నిండని గడ్డు పరిస్థితి వారిది. ఇలాంటి సమయంలో క్యాన్సర్ మహమ్మారి ప్రాణ సంకటంగా మారింది. నెలనెలా వైద్యం ఖర్చులు, మందులకు వేల రూపాయల ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. రెక్కడితేగాని డొక్కాడని పరిస్థితి వారిది. ఇలాంటి పరిస్థితుల్లో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్‌ను వారు ఆశ్రయించారు. ఇందుకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుల సహకారంతో, షిరిడిసాయి అన్నదాన కమిటీ సహకారంతో రెండు నెలలకు సరిపడా 35రకాల నిత్యవసర వస్తువులు ఇవ్వడానికి సహకరించారన్నారు. నిత్యవసర వస్తువులను తన కుమారుడు కవిన్ ఆదిత్య, ఓబులపతి చేతులమీదుగా అందజేశారన్నారు. తాను అన్ని చోట్లకి వెళ్లలేను, అందరికీ సహాయం చేయలేను, వీలున్న ప్రతి ఒక్కరూ సాటివారికి సహాయం చేయాలని ఆమె కోరారు.

## జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి

**- వైసిపి నాయకులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక వైయస్సార్ సర్కిల్ నందు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ముందస్తుగా శుక్రవారం వేడుకలు నిర్వహిస్తున్నామని వైసిపి సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో తెలుపుతూ 21వ తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుగుతున్నాయని అయితే నియోజకవర్గం వ్యాప్తంగా శుక్రవారం 20వ తేదీన శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని నియోజకవర్గంలోని 5మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథులుగా జిల్లా, నియోజకవర్గం అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ హాజరవుతారని తెలిపారు. ఉదయం 10గంటలకు రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కార్యక్రమం ఉంటుందని అనంతరం షిరిడి సాయిబాబా గుడి ఆవరణంలో 12గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించుకోబోతున్నామని తెలియజేశారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

**- ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి.. దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగులకు ఎలాంటి పదోన్నతులు కల్పించలేదని, ఉద్యోగులను అసంతృప్తిని తొలగించాలని ఆర్టీసీ ఏపీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నగరంలోని వీకే మెమోరియల్ హాలులో ఎంప్లాయిస్ యూనియన్ అనంతపురం జిల్లా విష్ణు స్థాయి కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యదర్శి పిఎస్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఆర్ వి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై జీవి నరసయ్య మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బందికి నిలిపివేసిన నైట్ అవుట్ అలవెన్స్ లు రూ.150లు పునరుద్ధరణ అందించాలని యూనియన్ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా ప్రభుత్వం జీవో విడుదల చేసిన రవాణా శాఖ మంత్రి, టి ఆర్ అండ్ బి సెక్రెటరీ, ఆర్టీసీ ఎండీకి ధన్యవాదాలు తెలిపారు. గత తెలుగుదేశ ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల భద్రత కోసం తెచ్చిన సర్కులర్ను కొంతమంది అధికారులు పక్కన పెడుతున్నారని, సస్పెండ్లు, పనిష్మెంట్లు ఇస్తున్నారని, వెంటనే సర్కులర్ నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పిటీడీ ఉద్యోగులు ఎవరు విధి నిర్వహణలో ఉద్దేశపూర్వకంగా ఏ తప్పు చేయకుండా విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్టీసీ జోనల్ అధ్యక్షులు కేకే కుమార్, మహిళా నాయకురాలు పి నాగమణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షురాలు రాజేష్, ఏపీ జెఎసి అమరావతి జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ దివాకర్, ఈ యు జోనల్ కమిటీ నాయకులు కొండయ్య, గోపాల్, ఓబులరత్నం, ఎం రామాంజనేయులు, కే కల్లప్ప, మల్లికార్జున, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## నీలకంఠ పక్షికి రంగానాయుడు సహాయం





**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నివాసముంటున్న రంగా నాయుడు అనే ఓ రైతు తన తోట దగ్గర గాయపడి ఉన్న నీలకంఠ పక్షిని చూసి దాని ఓ రెక్క భాగం బాగా గాయం అయింది గాయం పెద్దగా ఉండటంతో ఆ పక్షి ఎగర లేకపోయింది. ఆ పక్షిని తీసుకుని ప్రభుత్వ పశు సంరక్షణ ఆసుపత్రికి తీసుకువెళ్లగా గాయపడిన పక్షిని చూసిన ఏడి డాక్టర్ శ్రీనివాసులు స్పందించి పక్షికి శాస్త్ర చికిత్స చేశాడు. పక్షికి మూడు రోజులు ఇంటి వద్ద చికిత్స అందించి తర్వాత ప్రకృతిలోకి విడుదల చేయాలని డాక్టర్ ఏడి శ్రీనివాసులు సూచించారు. జొన్నలగడ్డ రంగానాయుడు చేసిన ఈ మానవీయ చర్య ప్రకృతి ప్రేమికులకు ఆదర్శంగా నిలుస్తుంది. పక్షులు మన పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి వాటిని రక్షించడం అంటే మన భవిష్యత్తును రక్షించుకోవడమే.

## బత్తలపల్లి మండలం కరువు మండలంగా ప్రకటించాలి

**- సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు సిపిఐ గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిదులు గా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బత్తలపల్లి మండలంలో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇప్పటికే కంది, వేరుశనగ, టమోటా, పచ్చిమిరపకాయ, సీనా ,దానిమ్మ ,బొప్పాయి ,మొదలగు పంటలన్నీ కూడా నష్టపోయినాయి. ప్రభుత్వం పంట నష్ట ప్రహారం రైతులకు చెల్లించి, ఇన్పుట్ సబ్సిడీ ఎకరాకు 20000 చెల్లించి రైతులను ఆదుకునే పరిస్థితిలో ప్రభుత్వం పని చేయాలని తెలియజేశారు. బత్తలపల్లి మండలంలో పిఎబిఆర్ కుడి కాల్వ కింద ఉన్న చెరువు, గుంటలన్నిటికీ నీరు ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి ఇసుక ఉచితంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కుళ్లాయప్ప, మండల కార్యదర్శి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం మండల కార్యదర్శి నాగభూషణ,రామకృష్ణ, పూజారి రామాంజనేయులు, అదెప్ప, తాడమరి మండల కార్యదర్శి దాసు చౌడప్ప సన్న పెద్దన్న, పాల్గొన్నారు

## పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ పంపిణీ



**రొద్దం, మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ఎస్ ఎస్ సి మోడల్ పేపర్లను మండలంలోని పెద్దమంతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 46మంది విద్యార్థులందరికీ మాజీ ఎంపీపీ నరహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యుటిఎఫ్ మోడల్ పేపర్స్ బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా కార్యదర్శి జి సి నరేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పురుగు మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది మోడల్ పేపర్లు ప్రచురణ నిర్వహిస్తుందని విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణస్వామి, ఈపీఎఫ్ మండల అధ్యక్షులు గంగాధర్, గౌరవ అధ్యక్షులు పి రమేష్, సత్యమయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రం లేక అవస్థలు!

అగలి మేజర్ న్యూస్: అగలి మండలంలో ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో మండల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ కార్డులో మార్పులు. పేరు,పుట్టిన తేదీ, గ్రామము, బయోమెట్రిక్, ఫోటో, కొత్త ఆధార్ కార్డు పొందడం,ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవడం, ఇంటి నంబరు వంటి పనులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. అదేవిధంగా వందలాది మంది విద్యార్థులు అపార్ కార్డు కోసం ఆధార్ లో తప్పులను సవరించుకోవడానికి ప్రతిరోజు నానా తిప్పలు పడుతున్నారు. మండలంలో నరసంబుది, కోడిపల్లి,అగలి సచివాలయాలలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. నరసంబుధిలో డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఆనంద్ బాబు వేరే మండలానికి బదిలీపై వెళ్లారు. కోడిపల్లి పంచాయతీలో పనిచేస్తున్న ఆమె మెటర్నటీ లీవ్ లో వెళ్లారు. అగలి లో పని చేస్తున్న అధికారి ఇదే మండలంలోని ఇరిగేపల్లి సచివాలయం కు బదిలీపై వెళ్లారు. మండలంలో ఇరిగేపల్లిలో మాత్రమే ఆధార్ కేంద్రం పనిచేస్తున్నది.తాజాగా ఇరిగేపల్లి సచివాలయంలో పనిచేస్తున్న వీరేష్ నెల రోజులు మెడికల్ లీవ్ లో వెళ్లినట్లు ఎంపీడీవో యాదవేంద్ర తెలిపారు. ప్రస్తుతం మూడు ఆధార్ కేంద్రాలను మూసివేశారు. దీంతో మండల ప్రజలు ఆధార్ లో ఉన్న తప్పులను సరిదిద్దు కోవడానికి వేలిముద్రలు రాకున్నా ఇంటి నంబర్లు మార్చుకోవాలంటే ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది. మండలంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో పక్కనున్న రొ ళ్ల మండలం వట్టేబె ట్ట సచివాలయానికి వందల రూపాయలు వెచ్చించి వెళ్లాల్సి వస్తోందని



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వట్టే బెట్ట సచివాలయంలో రోజు 200 మందికి ఆధార్ కార్డులు నమోదు చేస్తున్నారని, అయితే అగలీ మండలంలో కేవలం 20 మందికైనా ఆధార్ కార్డులు నమోదు చేయలేరా అని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. బెంగళూరు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న వారు రెండు మూడు రోజులు సెలవు పెట్టి ఆధార్ తప్పులను సవరించుకోవడానికి అగళి మండలానికి వస్తే ఇక్కడ ఇరిగేపల్లి సచివాలయం లో ఆధార్ సెంటర్ ను మూసివేశారన్నారు. ఆ డిజిటల్ అసిస్టెంట్ కావాలనే మెడికల్ లీవ్ లో వెళ్లడని రోజు స్కూటర్ పై దర్జాగా తిరుగుతూ మండలంలోనే ఉంటూ కళ్ళముందే తిరుగుతున్నాడని ఆ అధికారి కనిపించినప్పుడల్లా ప్రజలు తిట్టుకొంటూ ప్రభుత్వంపై శాపనార్థాలు పెడుతున్నారు. కావున ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తహసిల్దార్ కార్యాలయంలో గాని, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులోనైనా ఆధార నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి - సీపీఐ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎఫ్ఎసి జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌లను సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు కోరారు. గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురము నగరపాలక సంస్థకు చెందిన కార్పోరేషన్ స్థలాలు కబ్జాకు గురౌతున్నాయన్నారు. ఇటివల జరిగిన కౌన్సిల్ సమావేశంలో టౌన్ ప్లానింగ్‌లో అవినీతి జరుగుతోందని వైయస్సార్ పార్టీ కార్పొరేట్లు చెప్పడం జరిగిందన్నారు. భూ కబ్జా చేసిన వారిపై ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులను నగరంలో 4300 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని చెప్పడం జరిగిందన్నారు. వైకాపా నాయకులు భూ కబ్జా చేసిన సంగతి తెలిసినప్పటికి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కార్పొరేషన్ కు సంబంధించి కాంప్లెక్స్ నుంచి రూ.400 కోట్లు బకాయి ఉండగా 2018 నుంచి ఇప్పటివరకు ఒక కోటి 50 లక్షలు




వసూలు చేశారన్నారు. ప్రస్తుతం 300 కోట్లకు పైగా వసూళ్లు కావాలని పేర్కొన్నారు. నగరంలో 50 డివిజన్లో ఉండగా 18 డివిజన్లకు మాత్రమే ఏపీ ఎఫ్ సి పైప్ లైన్ జరిగిందని మిగతా డివిజన్లకు పైప్ లైన్ చేయాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోవడం జరిగిందన్నారు. మున్సిపల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారులు నియమించి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర సమితి డిమాండ్ చేస్తోందన్నారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి అలిపిర, రమణ, నాయకులు చాంద్ భాషా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# టీటీడీపై అసత్యపు మాటలను ఖండించిన ఎమ్మెల్యే

## - బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపుడుకునేందుకు శ్రీనివాస్ గౌడ్ టీటీడీ పై అపద్ధపు మాటలు

**మడకశిర, మేజర్ న్యూస్ :** కోట్ల మంది ఆరాధ్య దైవమైన కలియుగ వెంకటేశ్వరస్వామి నిలయమైన టిటిడి దేవస్థానాన్ని ఉద్దేశించి తెలంగాణ బి ఆర్ ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే రాజు ఖండించారు. కేవలం బీఆర్ఎస్ ఉనికి కాపాడుకునేందుకే తప్ప మరొకటి కాదన్నారు .స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహం వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోట్ల మంది ఆరాధ్య దైవమైన కలియుగ వెంకటేశ్వరస్వామి పై మరియు టీటీడీని ఉద్దేశించి శ్రీనివాస్ గౌడ్ చేసిన అసత్యపు మాటలను ఎమ్మెల్యే రాజు తీవ్రంగా ఖండించారు. .తిరుమల తిరుపతి దేవస్థానానికి నిత్యం వేలాది భక్తులు వచ్చి తమ ఆరాధ్య దైవమైన వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని వెళ్తారన్నారు.కుల మత,ప్రాంతాలకు సంబంధం లేకుండా ప్రపంచ దేశాలనుండి భక్తులు నిత్యం పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం లో తిరుమలలో ఎటువంటి వివక్షకు తావులేకుండా సీఎం చంద్రబాబు నాయుడు, చైర్మన్ బి ఆర్ నాయుడు తగు చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రాంతీయతత్వ పార్టీ నుంచి వచ్చిన శ్రీనివాస్ గౌడ్ బిఆర్ ఎస్ పార్టీ ఉనికి కోసం మాత్రమే అసత్యపు మాటలు



మాట్లాడుతున్నారని ఎమ్మెస్ రాజు తెలిపారు . కలియుగ దైవం అయినా వెంకటేశ్వరుని వద్ద రెండు రాష్ట్రాల ప్రజలు మరియు భక్తుల మనోభావాలు దెబ్బతినేలా బిఆర్ ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడడం సరికాదని ఎమ్మెస్ రాజు హెచ్చరించారు. దేవుడి పై రాజకీయాలు చేయడం సరికాదని,ఇప్పటికైనా టీటీడీ పై చేసిన అసత్యపు మాటలు మానుకోవాలని హెచ్చరించారు . ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,జడ్పీటీసీ ఉమేష్, మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.




# ఆన్లైన్ లావాదేవీలపై అప్రమత్తత అవసరం..

## - రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్..

బుక్కపట్నం మేజర్ న్యూస్: విద్యార్థులు ప్రతినిత్యం ఆన్లైన్లో లో ఖరీదైన వస్తువులతో పాటు నిత్య నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులను సైతం ఈనాడు విరివిగా కుంటున్నారని ఆన్లైన్ లావాదేవీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని లేని మోసపోవ డానికి అవకాశం ఉందని రాష్ట్రం వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం జాతీయ వినియోగదారుల రక్షణ దినోత్సవం వేడుకల లో భాగంగా బుక్కపట్నం నందు శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ మక్బూల్ హుస్సేన్ అధ్యక్షతన విద్యార్థి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహనతో పాటు బాధ్యత కూడా కలిగి ఉండాలని అప్పుడే సమాజంలో వినియోగదారులకు సరైన సేవలు అందేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. సిఎస్‌డిటి శబ్బం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని వినియోగదారులు లో చైతన్యం నింపేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అధ్యాపకులు ఓబులేసు మాట్లాడుతూ వినియోగదారుల సంఘాలు ప్రతినిత్యం వినియోగదారుల సేవల కోసం పరితపిస్తూ చైతన్యం చేయడం అనేది చాలా శుభ పరిణామం అని వినియోగదారులు మోసపోతే స్థానికంగా ఉన్నటువంటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులను లేదా వినియోగదారుల ఫోరంను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినియోగ దారుల సంఘం సెక్రటరీ రామలక్ష్మి కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ ప్రాంగణంలో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని జేఎన్టీయూ ప్రాంగణంలో ఉరేసుకొని శారద నగర్ కు చెందిన సోమశేఖర్ అనే వ్యక్తి మృతి చెందాడు. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని బుక్కపట్నం మండలం యాదవలంక పల్లి గ్రామానికి చెందిన సోమశేఖర్ నగర



శివారులోని పంగల్ రోడ్డులో హెూటల్ నిర్వహించుకుంటూ జీవనం సాగించేవాడు. హెూటల్ కొనసాగకపోవడంతో మూడు నెలల క్రితం హెూటల్ ను తీసేసాడు. తీవ్ర మనస్తాపం చెందిన అతను బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యుల అతనిని బత్తలపల్లి ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలను అందించారు. గురువారం ఉదయం వచ్చిన అతను ఇంటి నుంచి వెళ్లిపోయాడు. గురువారం సాయంత్రం తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వీడియో విడుదల చేశాడు. దీంతో ఆయా ప్రాంతాలలో వెతికిన ఫలితం దక్కలేదు. అనంతరం జేఎన్టీయూ ప్రాంగణంలో ఉరేసుకున్నట్లు గుర్తించి హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యుల అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కుల్లాయిస్వామి ఎన్నిక

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అనంతపురం జిల్లాకు చెందిన కుల్లాయిస్వామి విజయవాడలోని ఇటివల జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కుల్లాయిస్వామి మాట్లాడుతూ విద్యా ప్రైవేటీకరణ కార్పొరేటికరణ కాషాయ కరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు శ్రీకారం చుడతానని తెలిపారు. ఎన్నికలలో ఎన్డీఏ



ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చి ఆ హామీలు నెరవేర్చేందుకు విద్యార్థి ఉద్యమంతో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ లో స్కూల్ స్థాయిలో నుండి నేడు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఏఐఎస్ఎఫ్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన సిపిఐ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఉన్నత న్యాయ స్థానాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలి



**అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ :** ఉన్నత న్యాయ స్థానాలలో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలని దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఎంపీ క్వార్టర్స్‌లో ఆజాద్ సమాజ్ పార్టీ అధ్యక్షులు,నగీన పార్లమెంట్ నియోజక వర్గం పార్లమెంట్ సభ్యులు చంద్రశేఖర్ ఆజాద్‌ను ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎం రవిశంకర్‌లు బుధవారం విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని పార్లమెంటు సమావేశాల్లో లేవనెత్తి కేంద్ర ప్రభుత్వం పైనఒత్తిడి తీసుకురావాలని ఆయన ఎంపీని కోరారు. ఆజాద్ స్పందిస్తూ ఈ అంశం పైన ఆల్రెడీ పార్లమెంట్లో ప్రస్తావించడం జరిగిందని, అని దీనిపైన కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెహ్వాల్ స్పందిస్తూ లేఖలో ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల నియామకల్లో ఎస్సీ,ఎస్టీ ,బీసీ లకు రిజర్వేషన్లు లేవని, హైకోర్టు,సుప్రీంకోర్టు కొలీజియం ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు సంబంధించిన వారిని రెకమెండ్ చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

## అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి

# అమిత్ షా రాజీనామా చేయాలి..

## - సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ డిమాండ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా, బహిరంగ క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలపై సిపిఐ జిల్లా సమితి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సీ జాఫర్ మాట్లాడుతూ.. మాట్లాడుతూ పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ మాట్లాడుతూ "పదేపదే అంబేద్కర్ అని ఎందుకంటారు? అంబేద్కర్ బదులు ఏ హిందూ దేవుడినైనా తలచు కుంటే స్వర్గానికి వెళ్తారు" అని వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు. అమిత్ షా బిఆర్ అంబేద్కర్ను కించపరుస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలనే దురుద్దేశ్యంతో మోడీ, అమిత్ షా నేతృత్వంలో మతవాదాన్ని నెత్తికెత్తుకుని బిజెపి పాలకులు వ్యవహరిస్తున్నారన్నారు. జమిలీ ఎన్నికల పేరుతో ఫెడరల్ స్ఫూర్తికి తూట్లుపొడుస్తున్నారు అని



పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను కించపరచిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, మల్లికార్జున, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శిలు రమణయ్య, అలిపిర, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతు, కుల్లాయిస్వామి,నగర కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రి మేయర్ న్యూస్: తాడిపత్రి మండలం పరిధిలోని పెద్ద పొలమాడ గ్రామంలో వివాహానికి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి గురువారం హాజరై నవ వధువుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## దర్గాలో చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రిలోని హజరత్ సయ్యద్ యాసీన్ వలీ దర్గా లో ఉరుసు సందర్భంగా ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి గురువారం దర్గాలో చాదర్ సమర్పించారు. అనంతరం తాడిపత్రి ప్రజలు చల్లగా ఉండాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు (ఫతెహ) చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, పలువురు ముస్లింలు పాల్గొన్నారు.



# ఇంధన వనరుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది

## -డి ఈఈ ప్రభాకర్ రావు

తాడిపత్రి మేజర్ న్యూస్ : ఇంధన వనరుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని డి ఈఈ ప్రభాకర్ రావు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా గురువారం తాడిపత్రి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యుత్ కార్యాలయం నుండి వైయస్సార్ సర్కిల్ వరకు విద్యుత్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంధనాన్ని పొదుపుగా వాడటం ద్వారా భవిష్యత్తులో దేశానికి విద్యుత్ సమస్య లేకుండా చేయవచ్చన్నారు. రోజురోజుకూ దేశంలో విద్యుత్ వినియోగం పెరిగిపోతోందని, దీనిని తగ్గించేందుకు సంప్రదాయేతర ఇంధన వినియోగాన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయన్నారు. వ్యవసాయ, గృహ అవసరాలకు సోలార్ విద్యుత్ను వినియోగించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఎస్ఈడీ బల్బుల వాడకం ద్వారా 60 శాతానికి పైగా విద్యుత్ ఆదా చేద్దామని





పిలుపునిచ్చారు. ఇంధన వనరుల పరి రక్షణ బాధ్యత ప్రతిఒక్కరిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ. ఓ నరసప్ప, డి 1 ఏ.ఈ శ్రీనివాసరెడ్డి, డి2ఏ.ఈ వీరాంజనేయరెడ్డి, రూరల్ ఏ.ఈ సుదర్శన్ రెడ్డి మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణ ,విద్యుత్ పొదుపు ఆవశ్యకత పై ఎస్సే కంపిటిషన్ విద్యుత్ వారోత్సవాల సందర్భంగా విద్యుత్ పొదుపు, విద్యుత్ ప్రమాదాల నివారణ ,విద్యుత్ పొదుపు ఆవశ్యకత పై ఏపీ మోడల్ స్కూల్ తాడిపత్రి విద్యార్థులకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సే కంపిటిషన్ నిర్వహించారు. వారిలో ప్రతిభ కనబరిచిన 7 మంది విద్యార్థులకు డి వై ఈ ఈ ప్రభాకర్ రావు ,డి 1 అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు రెడ్డి , ప్రిన్సిపాల్ లావణ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో లైన్మెన్ రామాంజనేయులు, జేఎల్ఎం లు మురళి,ఇజ్రాయిల్ , మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ ఓడిన గెలిచిన చరిత్ర

## - హిస్టరీ రిపీట్ చేద్దాం అంటూ క్యాడర్ను ఉత్సాహపరిచిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి



అనంతపురం మేజర్ న్యూస్ : తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లా నాయకులు నేతలు పార్టీ ముఖ్య నేతలతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక చరిత్ర అని తెలిపారు. అనంతపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చరిత్రలో తనకంటూ



ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుందని తెలిపారు. వైఎస్ఆర్సిపి ఓడిన గెలిచిన ఒక చరిత్ర అని పార్టీ శ్రేణులలో ప్రత్యేకంగా ఊపును తీసుకువచ్చారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ప్రజలకు తాము చేసిన ప్రతి ఒక్క అంశానికి సంబంధించి ప్రజలకు తాము బాధ్యతగా నిలిచామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో 151 సీట్లను కైవసం చేసుకుని రాష్ట్ర చరిత్రలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుందన్నారు. దీనికి ప్రధాన కారణం పార్టీ నాయకులేనంటు స్పష్టం చేశారు. భారతదేశ చరిత్రలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరు మారుమోగేలా చేసామన్నారు. ఓటమి తర్వాత కోలుకోవడానికి ఇంకో రెండు సంవత్సరాలు పడుతుందని కానీ కేవలం మూడు నెలల్లోనే తాము కోలుకున్నామన్నారు. ఓటమి ఒక గుణపాఠం అని భావించి ప్రజా పాలన కోసం ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల గురించి పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు. ప్రజలలో తమ ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అందించిన అనేక హామీలను పూర్తిగా విస్మరించి కేవలం పెన్షన్ అందించి ప్రజలను పూర్తిగా మోసం చేశారన్నారు. రైతులను నట్టేట ముంచి రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దీనికోసం నాయకులే తమ ప్రధాన అస్త్రాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం ప్రజలతో ప్రజలే తమ ప్రధాన విషయమనే అంశాన్ని గుర్తించి ప్రజలతో మమేకం అయి ప్రజల కోసం ప్రజా ఉద్యమాలను చేసి ప్రజాక్షేత్రంలో తమ స్థాయిని తమ పార్టీ గుర్తింపును చిరస్థాయిగా నిలుపుదామని పిలుపునిచ్చారు.